

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





వార్తా ప్రభ స్టేట్ చీఫ్ బ్యూరో, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పలు సేవా, కార్మిక సంస్థల ఆత్మీయ నాయకులు, మా పెద్దలు
శ్రీ యేమినేని వెంకట రమణ గారికి
హృదయ పూర్వక హార్దిక శుభాకాంక్షలు......
-వార్తాప్రభ, విజయవాడ



సంపుటి : 24 | సంచిక : 89 | ది.4-6-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## "యోగా డే" పై ప్రజా స్పందన ఉత్సాహాన్నిస్తోంది

- ఈ నెల 21న విశాఖలో 5 లక్షల మంది యోగా డేలో పాల్గొనేలా పక్కాగా ఏర్పాట్లు చేయాలి
- ట్రాఫిక్ సహా ఏ ఇబ్బందీ ఉండకూడదు...అందరూ నిర్దేశించిన ప్రాంతానికి చేరుకునేలా చూడాలి
- 21వ తేదీకి ముందు రెండు సార్లు భారీ ఫ్రీ ఈవెంట్స్
- 7వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా యోగా డే అవగాహనా ర్యాలీలు.....14వ తేదీన లక్ష ప్రాంతాల్లో యోగా ప్రాక్టీస్
- యోగా డేపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి,జూన్ 3 (వార్తాప్రభ) : ఈ నెల 21వ తేదీన ఏపిలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా డే కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన ఎంతో ఉత్సాహాన్ని ఇస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు జరిగిన రిజిస్ట్రేషన్లు, జిల్లాల్లో జరుగుతున్న యోగా సాధన కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం సంతృప్తికరంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పూర్తి స్థాయి సన్నద్ధతతో, ప్రజల భాగస్వామ్యంతో అత్యధిక మందితో యోగా నిర్వహించి గిన్నీస్ వరల్డ్ రికార్డు సృష్టించాలనే లక్ష్యాన్ని పూర్తి చేయాలని సీఎం అన్నారు. జూన్ 21న విశాఖలో 5 లక్షలమంది పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లు పక్కాగా జరగాలని సీఎం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాక సందర్భంగా ట్రాఫిక్ పరంగా ఆంక్షలు ఉంటాయని... వీటిని దృష్టిలో పెట్టుకుని ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం అన్నారు. అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు యోగా డే కార్యక్రమానికి వస్తారని....ఎవరు ఎటు వెళ్లాలి...ఎక్కడ కార్యక్రమంలో పాల్గొనాలి అనే విషయంలో ముందుగానే గైడ్ చేయాలని సీఎం అన్నారు. ట్రాఫిక్ సహా ఏ ఇబ్బంది ఉండకూడదు...అందరూ నిర్దేశించిన ప్రాంతానికి చేరుకునేలా చూడాలని సిఎం అన్నారు. యోగా డే కంటే ముందు రెండు సార్లు రాష్ట్ర స్థాయిలో భారీగా ఫ్రీ ఈవెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 7వ తేదీ ప్రతి గ్రామంలో, ప్రతి ప్రాంతంలో యోగా డే అవగాహనా ర్యాలీలు నిర్వహిస్తారు. 14 వతేదీ రాష్ట్రంలో లక్ష ప్రాంతాల్లో యోగా ప్రాక్టీస్ చేస్తారు. ప్రతి విద్యా సంస్థ పాటు అవకాశం ఉన్న అన్ని సంస్థలు, ప్రాంతాల్లో 14వ తేదీ యోగా నిర్వహించి యోగా డేకు ప్రజలను సిద్ధం చేస్తారు. తద్వారా యోగా డే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనేలా చేయాలని సిఎం సూచించారు. మంగళవారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో యోగా డే కార్యక్రమంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్షకు మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయస్వామి, సత్యకుమార్, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హాజరయ్యారు. యోగా మంత్‌లో భాగంగా ఇప్పటి వరకు వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాలు, యోగా డే నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రోజుకో థీమ్‌తో వివిధ వర్గాల ప్రజలతో జిల్లాల్లో నిర్వహిస్తోన్న కార్యక్రమాలకు వస్తున్న స్పందనను అధికారులు వివరించారు...సిఎం సంతృప్తి వ్యక్తం చేశారు. 21వ తేదీన విశాఖలో వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా చేసేందుకు జర్మన్ హ్యాంగర్లతో మరో వేదిక సిద్ధ చేసినట్లు అధికారులు తెలిపారు.

**ప్రతి గ్రామం నుంచి యోగా రిజిస్ట్రేషన్లు..** ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు వివరిస్తూ..."ప్రతి గ్రామం నుంచి యోగాలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యానికి మించి ఔత్సాహికులు రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. యోగా కార్యక్రమంలో మూడు రోజులు పాటు పాల్గొనేవారికి సర్టిఫికెట్లు ఇస్తున్నాం. యాప్ ద్వారా కూడా ప్రజలు యోగా సర్టిఫికెట్ పొందవచ్చు. విద్యార్థులు, మహిళలు, డ్వాక్రా సంఘాలు, సామాన్య ప్రజలు.....ఇలా అన్ని వర్గాలు విశాఖ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రెండు కోట్లమంది రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో యోగా కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నాం. రెండు కోట్ల మందికి రిజిస్ట్రేషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా....ఇప్పటి వరకు 1.77 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. మొత్తం 2,600 మంది మాస్టర్ ట్రైనర్లు సిద్ధం చేయాలని లక్ష్యం పెట్టుకోగా....5,353 మందిని గుర్తించాం. వీళ్ల ద్వారా 1.25 లక్షల మందిని ట్రైన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా....1.48 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చారు. మూడు పాటు యోగా సాధన చేసిన వారికి ఆటోమేటిక్ గా సర్టిఫికెట్ వేళ్లేలా ఏర్పాట్లు చేశారు. అదే విధంగా కాంపిటేషన్స్ విషయంలో కూడా అనుకున్న మేర లక్ష్యాలను చేరుకున్నామని" సీఎం చంద్రబాబుకు వివరించారు.

## వెన్నుపోటుకి బ్రాండ్ అంబాసిడర్ జగన్

- వెన్నుపోటు,గొడ్డలి వేటు, పేటెంట్ జగన్ దే
- తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచింది ఎవరో ప్రజలకు తెలీదా..?
- ఎస్సీ, ఎస్టీ, బీసీల పథకాలు ఎత్తేసి వెన్నుపోటు పొడిచింది నువ్ కాదా..?
- ఐదేళ్లలో ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను వెన్నుపోటు పొడిచింది నువ్వు కాదా..?
- వైసిపి ప్రభుత్వ హయాంలోని వరుస కుంభకోణాలు బయట పడుతుండడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న జగన్ రెడ్డి
- ప్రజాదృష్టిని మళ్లించడానికి ధర్నాలు, ఆరోపణలు
- మీడియా సమావేశంలో మంత్రి సుభాష్ ఘాటు విమర్శలు



తాడేపల్లి,జూన్ 3 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రజలనే కాకుండా, సొంత తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచిన సంస్కృతి జగన్మోహన్ రెడ్డి దని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ మాట్లాడుతూ తీవ్రంగా విమర్శించారు. తాడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ రాష్ట్ర ప్రజలను, తన తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన ఘన చరిత్ర జగన్ రెడ్డి దేనని ఆక్షేపించారు. సుపరిపాలనే ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లను విమర్శించే నైతిక హక్కు జగన్కు లేదన్నారు. జగన్ పరిపాలనలో ఏడాదిలో 10 శాతం హామీలు కూడా అమలు చేయలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో 70 శాతం హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ జగన్ అండ్ పార్టీ అన్నారు. ఎత్తుకొని పెంచిన సొంత బాబాయిని గొడ్డలి పోటుతో హత్య చేసిన వారిని కాపాడుతూ బాబాయ్ కుటుంబానికి వెన్నుపోటు పొడిచారని, మద్యపాన నిషేధంపై మాట తప్పి విషపూరితమైన నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాలను హరించారని, మెగా డీఎస్సీపై మాట తప్పి నిరుద్యోగ యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు. పేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్ లు రద్దు చేసి కార్మికులు, పేద ప్రజలను ఆకలితో ఉంచడం నిజం కాదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 70 శాతం హామీలు నెరవేర్చామని, అన్న ఎన్టీఆర్ ఇచ్చిన 30 రూపాయలు పెన్షన్ను గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. 2 వేల రూపాయల పెన్షన్ అందించిదని, కూటమి ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన పెన్షన్ను ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే రూ.4 వేల పెన్షన్ పెంచి అమలు చేశామని, 16,347 డీఎస్సీ పోస్టులపై మొదటి సంతకం చేసి మొదటి మాట నిలబెట్టుకున్నామన్నారు. రూ. 2684 కోట్ల రూపాయలతో దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సరఫరా చేస్తున్నామని అధికారం చేపట్టిన వెంటనే రూ.1200 కోట్లతో 20 వేల కిలోమీటర్ల రోడ్లపై గుంతలు పూడ్చి రోడ్లు బాగు చేసామన్నారు. వర్షాలువల్ల పాడైన రోడ్లను మరమ్మత్తులు చేస్తున్నామని, మత్స్యకారులను దెబ్బతీసే 217 జీవోని రద్దుచేసి మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ. 20 వేల ఆర్థిక సహాయం కింద రూ. 259 కోట్లు ఇప్పటికే అందించామన్నారు. 203 అన్నా క్యాంటీన్లుపునః ప్రారంభించి, 21 దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చెత్తపన్ను రద్దు చేశామని, ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లలో బీసీలకు రూ. 47,456 కోట్లు కేటాయించి నాయిబ్రాహ్మణులకు 25 వేల రూపాయల వేతనం పెంచామన్నారు. చేనేతలకు జీఎస్టీ రద్దుచేసి పవర్ లూమ్స్ 500 యూనిట్ల, హ్యాండ్లూమ్స్ కు 200 యూనిట్స్ ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే హామీలను నెరవేర్చిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా సరా వేగంతో అభివృద్ధి చేస్తూ త్వరలోనే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తు సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని ప్రశంసించారు. జగన్ వెన్నుపోటు రాజకీయాలు, ధర్నాలు ప్రజలు గమనిస్తున్నారని, జగన్ ముఠా దుష్ప్రచారాలు కుట్రలు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. జగన్ ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపాలని, దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి వచ్చి మంత్రి లోకేష్ తో డిబెట్ కు సిద్ధమా అని సవాల్ విసిరారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాపం జగన్ దే నన్నారు. నా ఎస్సీలు, ఎస్టీలు,నా బీసీలు అంటూ కపట ప్రేమ నటించి వారి సంక్షేమ పథకాలన్నీ ఎత్తివేసిన అసలు సిసలైన వెన్నుపోటుదారుడు జగన్ రెడ్డి అని ఆక్షేపించారు.

## బీజేపీలో రాజాసింగ్ కల్లోలం



హైదరాబాద్,జూన్ 3 (వార్తాప్రభ) : తెలంగాణ బీజేపీలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఎపిసోడ్ కల్లోలం రేపుతోంది. తరుచుగా టీ.బీజేపీ నాయకత్వంపై ఆయన విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. నోటీసులు కాదు దమ్ముంటే సస్పెండ్ చేయాలంటూ ఎమ్మెల్యే సవాల్ విసిరారు. హిజ్రాలు అంటూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ బీజేపీ నాయకత్వం సీరియస్‌గా ఉంది. ఎమ్మెల్యే వ్యవహారంపై ఢిల్లీ పెద్దలతో టీ.బీజేపీ నాయకత్వం చర్చించనుంది. రాజాసింగ్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మంగళవారం సాయంత్రం హైకామండ్‌తో చర్చించి ఎమ్మెల్యేపై చర్యలకు స్టేట్ పార్టీ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రోజు రోజుకు రాజాసింగ్ ఎపిసోడ్ చిలికిచిలికి గాలివానగా మారుతోంది. ఈరోజు సాయంత్రం జాతీయ నాయకత్వంతో రాష్ట్ర నాయకత్వం మాట్లాడి ఆయనను సస్పెండ్ చేసే దిశగా చర్యలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. బీజేపీలో పనిచేస్తున్న సీనియర్ నేతలపై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. వాళ్లతో పనిచేయడానికి బదులు తనను సస్పెండ్ చేయాలంటూ రాజాసింగ్ సవాల్ విసిరారు. ఆ సవాల్‌ను అటు హైకమాండ్.. ఇటు స్టేట్ బీజేపీ చాలా సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ముందు నుంచి కూడా బీజేపీలో రెబల్ క్యాండిడేట్‌గా రాజాసింగ్ ఉన్నారు. గత కొద్దిరోజులుగా బీజేపీ రాష్ట్ర నాయకత్వంతో రాజాసింగ్‌కు పొసగని పరిస్థితి. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ మధ్యవర్తిత్వం వహించి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, రాజాసింగ్‌కు మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేశారు. అయితే హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ముగిసే వరకు బాగానే ఉన్నట్లు కనిపించినప్పటికీ కొద్దిరోజులుగా రాజాసింగ్ స్వరం పెంచారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చిట్‌చాట్ అనంతరం జరిగిన పరిణామాల తర్వాత తెలంగాణ బీజేపీపై రాజాసింగ్ పలు వ్యాఖ్యలు చేస్తూ రెబల్‌గా మారే ప్రయత్నం చేశారు. పార్టీ లైన్ క్రాస్ చేసి ఎవరైనా మాట్లాడినా, పార్టీకి కట్టుబడి ఉండకపోతే వారిపై చర్యలు తప్పవని ఇటీవల హైకమాండ్, స్టేట్ పార్టీ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దమ్ముంటే సస్పెండ్ చేయాల్సిందిగా సవాల్ విసురుతూ ఎమ్మెల్యే ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఈ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్న హైకమాండ్.. ఏ క్షణమైనా రాజాసింగ్‌కు షోకాజ్ నోటీసులు ఇవ్వడం లేదా, పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

## వీటీఆర్ షేరింగ్ ప్రక్రియను అప్‌గ్రేడ్ చేయనున్న ఎన్నికల సంఘం

న్యూ ఢిల్లీ (పి.ఐ.బి.),జూన్ 3 (వార్తాప్రభ) : భారత ఎన్నికల కమిషన్ ఇప్పుడు సుమారుగా ఓటర్ల ఓటింగ్ శాతం ధోరణులపై సకాలంలో నవీకరణలను అందించడానికి క్రమబద్ధీకరించబడిన, సాంకేతికత ఆధారిత వ్యవస్థను ప్రవేశపెడుతోంది. ఈ కొత్త ప్రక్రియ మునుపటి మాన్యువల్ రిపోర్టింగ్ పద్ధతులతో అనుబంధించబడిన సమయ ఆలస్యాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. సకాలంలో ప్రజా సమాచార మార్పిడిని నిర్ధారించాలనే కమిషన్ నిబద్ధతకు ఈ చొరవ అనుగుణంగా ఉంది, దీనిని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వివిధ సందర్భాలలో తరచుగా నొక్కిచెప్పారు. 1961 ఎన్నికల నిర్వహణ నియమాలలోని నియమం 49S యొక్క చట్టబద్ధమైన చట్రం ప్రకారం, ప్రిసైడింగ్ అధికారులు (పి.అర్. ఓ.లు) అభ్యర్థులు నామినేట్ చేసిన మరియు పోలింగ్ ముగింపులో పోలింగ్ స్టేషన్‌లో ఉన్న పోలింగ్ ఏజెంట్లకు నమోదు చేయబడిన ఓట్ల ఖాతాను వివరించే ఫారమ్ 17 సి ని అందించాలి. ఈ చట్టపరమైన అవసరం మారలేదు, వేగవంతమైన నవీకరణను నిర్ధారించడానికి సుమారుగా ఓటరు ఓటింగ్ శాతం ధోరణుల గురించి ప్రజలకు తెలియజేయడానికి సులభతరం, చట్టబద్ధం కాని యంత్రాంగంగా అభివృద్ధి చెందిన వి.టి.అర్. యాప్‌ను నవీకరించే ప్రక్రియను క్రమబద్ధీకరిస్తున్నారు. ఈ కొత్త చొరవ కింద, ప్రతి పోలింగ్ స్టేషన్ యొక్క ప్రిసైడింగ్ ఆఫీసర్ (పి.a), పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి కొత్త ECINET యాప్‌లో ఓటర్ల సంఖ్యను నేరుగా నమోదు చేస్తారు, తద్వారా సుమారుగా పోలింగ్ ట్రెండ్‌ల నవీకరణలో సమయం ఆలస్యాన్ని తగ్గించవచ్చు. ఇది నియోజకవర్గ స్థాయిలో స్వయంచాలకంగా సమగ్రపరచబడుతుంది. మునుపటిలాగే ప్రతి రెండు గంటలకు సుమారుగా ఓటింగ్ శాతం ట్రెండ్‌లను ప్రచురించడం కొనసాగుతుంది. ముఖ్యంగా, పోలింగ్ ముగిసిన వెంటనే, పోలింగ్ స్టేషన్ నుండి బయలుదేరే ముందు, ఓటర్ల సంఖ్య డేటాను PRO\T ECINET లో నమోదు చేస్తారు, ఇది ఆలస్యాన్ని తగ్గిస్తుంది మరియు పోల్ అయిన ఓట్ల సుమారు శాతం నెట్‌వర్క్ కనెక్టివిటీకి లోబడి నియోజకవర్గం వారీగా నవీకరిం చబడిన VTR యాప్‌లో అందుబాటులో ఉండేలా చేస్తుంది. మొబైల్ నెట్‌వర్క్‌లు అందుబాటులో లేని చోట, కనెక్టివిటీ పునరుద్ధరించబడిన తర్వాత ఎంట్రీలను ఆఫ్‌లైన్‌లో చేయవచ్చు మరియు సమకాలీకరించవచ్చు. బీహార్ ఎన్నికలకు ముందు ఈ నవీకరించబడిన VTR యాప్ ECINET లో అంతర్భాగంగా మారుతుంది. గతంలో, సెక్టార్ అధికారులు ఓటర్ల ఓటింగ్ డేటాను మాన్యువల్‌గా సేకరించి, ఫోన్ కాల్స్, SMS లేదా మెసేజింగ్ యాప్‌ల ద్వారా రిటర్నింగ్ అధికారులకు (పి.అర్. ఓ.లు) పంపేవారు.

## తుని రైలు దగ్ధం కేసు... ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- తుని రైలు దగ్ధం కేసులో అప్పీల్‌కు వెళ్లొద్దని ప్రభుత్వ నిర్ణయం
- రైల్వే కోర్టు తీర్పుపై అప్పీల్ ఉత్తర్వులు రద్దుకు ఆదేశం
- అప్పీల్ ఫైల్ ఆమోదంపై ప్రభుత్వ ఆరా
- ఆర్‌పీజీ అధికారి ప్రతిపాదనతోనే పాత ఉత్తర్వులు
- పాత జీవో రద్దు చేస్తూ త్వరలో కొత్త ఉత్తర్వులు

అమరావతి, జూన్ 3 (వార్తాప్రభ) : తుని రైలు దగ్ధం కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన స్పష్టత ఇచ్చింది. ఈ కేసులో రైల్వే కోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌కు వెళ్లకూడదని ప్రభుత్వం నిశ్చయించింది. కేసును మళ్లీ తిరగదోడే ఉద్దేశం తమకు ఎంతమాత్రం లేదని సర్కార్ తేల్చిచెప్పింది. ఈ కేసులో హైకోర్టులో అప్పీల్ చేయాలంటూ జారీ అయిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వం ఉన్నతాధికారులను ఆదేశించింది. అంతేకాకుండా, ఏ స్థాయిలో, ఎవరి ఆమోదంతో ఈ అప్పీల్ ఫైల్ ముందుకు నడిచిందనే విషయంపై సమగ్రంగా ఆరా తీయాలని కూడా ప్రభుత్వం సూచించినట్లు తెలిసింది. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం, ఆర్‌పీజీ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగానే అప్పీల్ కోసం గతంలో ఉత్తర్వులు వెలువడినట్లు ప్రభుత్వం గుర్తించింది. భవిష్యత్తులో ఇటువంటి చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ అయ్యాయి.

### దస్తావేజు పోయినది

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు, సెయింట్ ఆన్స్ స్కూల్ రోడ్డు, డోరు నెం.9-176/1 మాన్యం అప్పలరాజు గారి భార్య మాన్యం లక్ష్మి అను నేను ది.27-05-2025వ తేదీన గుణదల జాయింటు సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, దస్తావేజు నెం.5819/2015రుగా రిజిస్ట్రేషన్ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు, మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను జిరాక్స్ నిమిత్తం రామవరప్పాడు నుండి ప్రసాదంపాడులోని మా ఇంటికి వెళ్లుచుండగా జారి పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియ పరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9963612260

## సంకల్పబలం కలిగిన నాయకుడు విద్యాసాగర్...

- పోరాట పటిమ ఆయనకే సొంతం...
- కూటమి ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహ పూర్వక సంబంధాలు అవలంబిస్తుంది
- తిరువూరులో ఐటిఐ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తా...
- విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్నితో ఏపీ ఎన్జీజీవో అధ్యక్షులు విద్యాసాగర్ మర్యాదపూర్వక భేటీ



విజయవాడ,జూన్ 3 (వార్తాప్రభ) : గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ సుపరిచితులు, ఎన్టీఆర్ జిల్లా వాసి అలపర్తి విద్యాసాగర్ ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం అభినందనీయమని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడలోని పార్లమెంటు సభ్యుని కార్యాలయంలో ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత అలపర్తి విద్యాసాగర్ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చిన్ని మాట్లాడుతూ సామరస్య పూర్వక ధోరణితో సమస్యలను చాకచక్యంగా పరిష్కరించగలగే ఏకైక నేతగా విద్యాసాగర్ ను అభివృద్ధిచారు. విద్యాసాగర్ ఎన్నికతో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతాయని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఉద్యోగుల మనోభావాలకనుగుణంగా, వారితో స్నేహపూర్వక సంబంధాలు కలిగిన విద్యాసాగర్ లాంటి వారు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చక్కని పునాది అన్నారు. ప్రధానంగా ఒక ఉద్యోగ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు అన్ని విద్యాసాగర్ లో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. పోరాట పటిమ కలిగిన నాయకులు కనుమరుగు అవుతున్న ప్రస్తుత కాలంలో విద్యాసాగర్ లాంటి వారు అరుదుగా ఉంటానన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వక సంబంధాలు అవలంబిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల తనకు కొంతమేర అవగాహన ఉందన్నారు. తిరువూరు లోని ఎన్జీజీవో నాయకులు ఇటీవల ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారని తెలిపారు. వారి కోరికను కార్యరూపంలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నానన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి చిత్తశుద్ధితో సహకరిస్తారని తాను నమ్ముతున్నానన్నారు. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనా కాలంలో యోగులు తీవ్ర ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. అప్పటి పాలన ప్రభుత్వ ఉద్యోగులకు ఒక పీడకలగా గుర్తుండి పోతుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఉద్యోగుల సమస్యలు సకాలంలో పరిష్కారం అవుతాయని రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు నమ్మకంతో ఉన్నారన్నారు. ఉద్యోగుల నమ్మకాన్ని ప్రస్తుత ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని ఉద్యోగులకు హక్కుగా రావలసిన ప్రతి అంశాన్ని పరిశీలించి వేగవంతమైన కార్యాచరణ ప్రకటించాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులందరూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయడం, గత ప్రభుత్వంలో నిలిచిపోయిన పెండింగ్ డి ఏ లను దశల వారీగా చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.ఎం పి కేశినేని శివనాథ్ ను కలిసిన వారిలో విద్యాసాగర్ తో పాటు జేఏసి నేతలు కె.జగదీశ్వరరావు డి వి రమణ పుట్టగుంట సతీష్ రత్న బాబు జిల్లా అధ్యక్షుడు డివిఎస్ఎన్ రెడ్డి సిటీ ఉపాధ్యక్షుడు వి.నాగార్జున అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సినీ హీరో అక్కినేని నాగార్జున ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో కలిశారు.తన చిన్నకొడుకు అఖిల్ వివాహ ఆహ్వానపత్రికను సీఎం చంద్రబాబుకు నాగార్జున అందించారు.

-అమరావతి,జూన్ 3 (వార్తాప్రభ) :

## వెంకట పాపయ్య నగర్ లో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి,జూన్3(వార్తాప్రభ):**మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి వెంకట పాపయ్య నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన పుట్టినరోజు వేడుకలు.ఈ కార్యక్రమంలో రామగిరి నాగేశ్వరరావు,మరల పల్లి శ్రీనివాస్,కాసులవాడి ప్రభాకర్ రావు, కె.నాగరాజు ముదిరాజ్, నిరంజన్ రెడ్డి,సత్యం రావు, వేలూరు రవికుమార్,పవన్ రావు, శర్వాన్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు

## గోపువానిపాలెంలో కిసోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం




**మచిలీపట్నం జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కౌమార బాలికల నాయకత్వం సాధికారత అనేది టీనేజ్ వయస్సు బాలికలలో నాయకత్వ లక్షణాలను నిర్ణయం తీసుకునే నైపుణ్యాలను ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఉద్దేశించిన కార్యక్రమాలు. ఇది బాలికలు తమ జీవితాలలో సమాజంలో మార్పు తీసుకురాగల శక్తిగా ఎదగడానికి సహాయపడుతుంది. బందరు మండలం తాళ్లపాలెం సెక్టార్ గోపువానిపాలెం అంగన్వాడీ కేంద్రంలో కిశోరీ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం జరిగింది.

**కౌమార బాలికల నాయకత్వం సాధికారతలోని ముఖ్య అంశాలు:**
ఈ అంశం సాధారణంగా కింద పేర్కొన్న వాటిని కలిగి ఉంటుందినైపుణ్యాల అభివృద్ధి కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం, విశ్లేషణాత్మక ఆలోచన సంప్రదింపుల నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం.విద్య అవగాహన: నాణ్యమైన విద్యకు ప్రాప్యతను నిర్ధారించడం మరియు వారి హక్కులు, ఆరోగ్యం లింగ సమానత్వం గురించి అవగాహన కల్పించడంమార్గదర్శకత్వం ఆదర్శవంతులు విజయవంతమైన మహిళలు నాయకులతో బాలికలను అనుసంధానించడం వారిని ప్రేరేపించి, మార్గనిర్దేశం చేయడంసురక్షితమైన ప్రదేశాలు బాలికలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి అనుభవాలను పంచుకోవడానికి స్నేహ సంబంధాలను పెంపొందించుకోవడానికి వాతావరణాన్ని సృష్టించడం.నిర్ణయం తీసుకోవడంలో భాగస్వామ్యం: కుటుంబం, సమాజం స్థానిక పాలనా నిర్ణయాలలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.ఆర్థిక సాధికారత: ఆర్థిక అక్షరాస్యత జీవనోపాధి అవకాశాల కోసం వారికి నైపుణ్యాలను అందించడం.లింగ వివక్షను సవాలు చేయడం: బాలికల సామర్థ్యాన్ని పరిమితం చేసే సామాజిక మూస పద్ధతులు సాంస్కృతిక అడ్డంకులను తొలగించడం.

**ఇది ఎందుకు ముఖ్యం?**కౌమార బాలికలను శక్తివంతం చేయడం సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బాలికలు సాధికారత పొందినప్పుడు వారుఎక్కువ కాలం పాఠశాలలో ఉంటారు.వివాహం ప్రసవాలను వాయిదా వేస్తారని తెలిపారు.ఆరోగ్యకరమైన పిల్లలను కలిగి ఉంటారు. ఈ అవగాహన సదస్సులో సూపర్వైజర్ ఎ లక్ష్మీ అంగన్వాడి కార్యకర్త అమల లక్ష్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు



**ఆగిరిపల్లి, జూన్ 03, (వార్త ప్రభ ):** ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండల పరిధిలో చొప్పరమెట్ల గ్రామపంచాయతీ ఇటీవల వైయస్సార్ సిపి నాయకుడు పల్లగాని గోపాల్ రావు కుమారుడు పల్లగాని వీరబాబు ఇటీవల గుండె పోటుతో సోమవారం మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆగిరిపల్లి మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు బెజవాడ రాంబాబు,ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఫోన్ లో పరామర్శించి త్వరలో వస్తానని, వైఎస్ఆర్సిపి పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ రాంబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పల్లగాని నరసింహారావు, నూజివీడు నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ వాకా సకేశ్వరరావు,పల్ల గాని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## 4500కిలోల రేషన్ బియ్యం అక్రమ రవాణాకు చెక్ పెట్టిన పోలీసులు.



**అవనిగడ్డ: జూన్ 3(వార్తాప్రభ ప్రతినిధి)** రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అవనిగడ్డ పోలీసులు చెక్ పెట్టారు.రెండు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న 4500కిలోల రేషన్ బియ్యాన్ని అవనిగడ్డ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వాహనాలతో సహా రేషన్ బియ్యం సీజ్ చేశారు.మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లికి చెందిన కూతాడ వెంకన్న నుండి 2500కిలోల రేషన్ బియ్యం, అవనిగడ్డకు చెందిన కోసూరు రాజారావు నుండి 2000కిలోల రేషన్ బియ్యం, అక్రమ రవాణాకు వినియోగించిన రెండు వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేశారు.నిందితులపై రౌడీ షీట్ తెలుస్తున్నట్లు ఎస్ఐ కే.శ్రీనివాసరావు తెలిపారు.అక్రమాలకు పాల్పడేవారు ఎవరైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ శ్రీనివాస్ స్పష్టం చేశారు.రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులపై గతంలోనే అనేక కేసులు న్నట్లు తెలుస్తోంది.

# కృష్ణవేణి వికాస్ ఆల్ ఇండియా ప్రతిభ!!

● జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో "మోక్షిత్"కు 2835 ర్యాంక్ ● ఎంట్రెన్స్ పరీక్షల్లో సత్తా చాటుతున్న కాలేజ్ ● టీచింగ్ మెథడ్స్, ఎంట్రన్స్ బుక్స్ ద్వారా ఆల్ ఇండియా ర్యాంకులు ● కృష్ణవేణి వికాస్ విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే విద్యాలయం ● కోల్ బెల్ట్ ఆణిముత్యాలకు కృష్ణవేణి వికాస్ పదును ● చైర్మన్ అండ్ డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్ ప్రిన్సిపల్ వెంకన్న







**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల ఆల్ ఇండియా స్థాయిలో ప్రతిభ చాటినది. సోమవారం విడుదల అయిన జేఈఈ ఫలితాల్లో "రాచపల్లి మోక్షిత్"కు 2835 ర్యాంక్ సాధించాడు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో చైర్మన్ అండ్ డైరెక్టర్ జమున రవికుమార్ సూచన మేర ర్యాంకర్ మోక్షిత్ ను ప్రిన్సిపల్ వెంకన్న ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మీడియాతో మాట్లాడుతూ......టీచింగ్ మెథడ్స్, ఎంట్రన్స్ బుక్స్ ద్వారా ఆల్ ఇండియా ర్యాంకులు గత పది ఏండ్లుగా సాధ్యమవుతున్నట్లు తెలిపారు. కళాశాలను స్థాపించి 12 సంవత్సరాలుగా అన్ని రకాల ఎంట్రెన్స్ పరీక్షలలో, ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ ఫలితాలలో ప్రభంజనం సృష్టిస్తున్నది అని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తుండడం ఆనందాన్ని కలిగిస్తున్నదని అన్నారు. కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల గోదావరిఖని ప్రాంతంలో విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే విద్యాలయంగా కీర్తింపబడడం విద్యార్థుల విజయం పట్ల తమ బాధ్యతను రెట్టింపు చేస్తున్నదని తెలిపారు. కోల్ బెల్ట్ ఆణి ముత్యాలకు కృష్ణవేణి వికాస్ పదును పెట్టే సరస్వతి నిలయమని ప్రశంసించారు. దేశంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థి మోక్షిత్ 2835 ర్యాంకు సాధించడం చరిత్రపుటల్లో లిఖించే సంతోషమైన సందర్భంగా అభివర్ణించారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు ఎండి నయీమ్, సంతోష్, శ్రీకాంత్, తిరుపతిరెడ్డి, మురళి, అనూష, ఆఫీస్ స్టాఫ్, ర్యాంకర్ మోక్షిత్ మాతృమూర్తి వసంత పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఎన్నికల హామీలేనా?

● రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో తెలంగాణ ఉద్యమ అమరుల కుటుంబాలను విస్మరించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ● కోటి రూపాయల పురస్కారం అందుకొన్నవారు కూడ నోరు మెదపక పోవడం, వారి నైతికతపై మాయనిమచ్చ. ● టియుజేఏసి ప్రతిపాదించిన ప్రజాస్వామికమైన డిమాండ్లను గుర్తించకపోవడం ద్వందనీతికి నిదర్శనం. ● ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి.



**జవహర్ నగర్, జూన్, 03:(వార్తా ప్రభ)**ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 12 వ అవతరణ దినోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ అమరుల త్యాగాలను, వారి కుటుంబాలను విస్మరించడాన్ని ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి మంగళవారం రోజు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఖండించారు. తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలన్నికూడ, ఎన్నికల హామీలేనా? అని రాష్ట్ర ప్రభత్వాన్ని నిలదీశారు. గత బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులపట్ల అనుసరించిన విధానాన్నే నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడ తమ ద్వందనీతిని అనుసరిస్తున్నది ఆరోపించారు. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్న తెలంగాణ ఉద్యమకారులకు, వారి కుటుంబాలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వెనుక ఉన్న నిర్లక్ష్యాన్ని, అవకాశవాద రాజకీయాలను తీవ్రంగా ఎండగట్టారు. తెలంగాణ ఉద్యమకారులు మరోసారి మోసపోయారని గుర్తుచేశారు. గత పదిసంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తమ అనునయులకు పెద్ద పీట వేసినట్లుగానే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడ తమ అనునయులకు మాత్రమే నగదు పురస్కారాలు, సంక్షమ ఫలాలను అందజేస్తున్నదని మండిపడ్డారు. గత కొన్ని నెలలుగా తొలి, మలి దశలో అన్నిరకాలుగా నష్టాలను చవిచూసిన ఉద్యమ కారుల త్యాగాలకు న్యాయమైన, ప్రజాస్వామికమైన గుర్తింపును కోరుకుంటున్నారని అన్నారు. అందులో బాగంగానే మంత్రులకు, అధికారులకు ఎన్నో విజ్ఞప్తి పత్రాలు, నిరసన దీక్షలు లాంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళారని అన్నారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల వారితో చర్చలు, సమీక్షలు జరిపి, ఉద్యమ కారుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ పెట్టిన ప్రతిపాదనలు గుర్తింకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తిచూపి, అప్పటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి తోపాటు, పార్టీ పెద్దలకు తమ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఉద్యమ కారుల పక్షాన నిలబడేటట్లు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారణమైన టియుజేఏసి, తెలంగాణ ప్రజలు, ఉద్యమ కారుల ప్రయోజనాల కొరకు జూన్-2, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమ కారుల సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. వారి ఆశలను అడిఆశలు చేశారని అన్నారు. ఇది తెలంగాణ ఉద్యమకారులేనే గాక, అమరులను, వారి త్యాగాలను అవమానించడమేనని స్పష్టం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికి కాదు, కొందరకే అన్నట్లుగా పాలకులు వ్యవహారించడం దోపిడీ, అసమానతలను పెంచి పోషించడమే నని గుర్తుచేశారు. ఇలాంటి క్రమంలో కవులు, కళాకారుల పేరున ప్రకటించిన కోటి రూపాయల నగదు పురస్కారాలు అందుకున్న వారైన, కనీసం తెలంగాణ ఉద్యమకారుల పక్షాన సంక్షేమ బోర్డుకు డిమాండ్ చేయకపోవడం వారి నైతికతకు మాయనిమచ్చ అని గుర్తుచేశారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలస్తుందో? నిలవదో కానీ ముందుగా ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల గత ప్రభుత్వాన్ని గద్దె దింపినట్లుగానే, రాబోయే రోజుల్లో అలాంటి చేదు అనుభవాలను తెలంగాణ ఉద్యమకారులు, వారి కుటుంబాల నుండి చవిచూడవలసి ఉంటుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని షేక్ షావలి హెచ్చరించారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు అనుకూలంగా ప్రకటన రాబోతుందని, టియుజేఏసి నిర్వహిస్తున్న కార్యక్రమాలపై శోషల్ మీడియాలో బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ ఉద్యమ ఫోరం ఇప్పటికైన తమకున్న భ్రమలను వదులుకొని, టియుజేఏసితో కలిసి సంఘటితంగా తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుకు ఐక్యంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టం

**-శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**





**శేరిలింగంపల్లి,మే 3 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ లోగల జిహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయంలో శేరిలింగంపల్లి మండల్ తహసీల్దార్ , డిప్యూటీ కలెక్టర్ వెంకా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరికపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామనా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారని ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో వారికి ఉన్నటువంటి సమస్యను సంబంధిత అధికారులకు తెలిపినట్లైతే సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు.ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టం రూపొందించారని,ముఖ్య ఉద్దేశమని తెలిపారు.భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టాన్ని ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని,దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాలకతీతంగా అందరూ వినియోగించుకో వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్ర రెడ్డి,రెవెన్యూ డిపార్ట్మెంట్ స్టాఫ్,సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,దేవులపల్లి శ్రీకాంత్,నర్సింహా,శ్రీనివాస్ నాయక్,మహేందర్ సింగ్,సాయి తదితర డివిజన్ల నాయకులు,స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

**మెట్ పల్లి, మే 3 (వార్తాప్రభ)::**పంట విస్తీర్ణం బట్టిరైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు..మంగళవారం మెట్ పల్లి మండల కేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘం ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని అధికారులు ఆదేశించారు..పంట విస్తీర్ణం బట్టి ఎరువులు రైతులకు అందజేయాలన్నారు.మెట్ పల్లి- పంట విస్తీర్ణం బట్టి రైతులకు ఎరువులు అందజేయాలని సహకార సంఘాల కార్యదర్శులను ఆదేశించారు..

వార్తా ప్రభ
హైదరాబాద్

తోటి జర్నలిస్ట్ ల కుటుంబాలను పరామర్శించిన

## తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు) సభ్యులు





**జగద్గిరిగుట్ట జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు) కుత్బుల్లాపూర్ యూనియన్ సభ్యులు మంగళవారం జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లో నివాసముంటున్న కానుక తెలుగు దినపత్రిక జర్నలిస్ట్ రామారావు అనారోగ్యం తో కొన్ని నెలల క్రితం మరణించారు. ఈ సందర్భంగా నూతనంగా కమిటీ ఏర్పాటు చేసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కుత్బుల్లాపూర్ శాఖ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మెట్రో తెలుగు దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ నర్సింగరావు ఆరోగ్యం బాగోలేని కారణంగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు బొల్లమల్ల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి సత్యం మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఏర్పాటైన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తమ తోటి జర్నలిస్టులకు ఎలాంటి కష్టం వచ్చినా తాము ఉన్నామనే భరోసా కల్పిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్. చారి, బైరోజు మహేష్, సోహెల్ అహ్మద్, కోటేశ్వరరావు, రాము, నరేష్, నవీన్, బాలాజీ, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం.... అభివృద్దే తారకమంత్రం...



**కుత్బుల్లాపూర్ జూన్ 3 (వార్తాప్రభ) :** ప్రతీ రోజు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సమస్యల పరిష్కార దిశగా అధికారులను ఆదేశించడంతో పాటు ఆత్మీయ నేతకు మా ఇంటి ఆహ్వానం అంటూ ప్రజలు అందజేసే ఆహ్వానాలను అందుకుంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు పలు వినతులు, ఆహ్వానపత్రికలు అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారు.

## భగవద్గీత శ్లోకాలను చదివిన వారికి అభినందన



**మల్కాజిగిరి : జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గణపతి సచ్చిదానంద భగవద్గీత శ్లోకాలను చదివిన వారిని హైదరాబాద్ మల్కాజిగిరి హనుమాన్ పేటకు చెందిన పద్మజ అభినందించారు.

## 98 చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెళ్లికి సహకారం

**వేములవాడ,: జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేములవాడ పట్టణ ముదిరాజు వీధికి చెందిన యామ పోచయ్య అనిత పుత్రిక పెండ్లి బుధవారం జరగనుంది. ఈ సందర్భంగా శ్రీలేఖకు తల్లిదండ్రిలు పరమపదించిన వలన, వారి నానమ్మ బాధ్యత వహించి, పెళ్లి నిర్వహించనుంది. ఈ తరుణంలో 98 చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి పెళ్లి వస్తువులు, బీరువా, కూలర్ మంచాలకు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సబ్యులు బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, ట్రస్ట్ అధ్యక్షులు హింగీ శివం బాయ్, సుమన్, కంకణాల నాగరాజు, లీలా, శంకర్ ఉన్నారు.

# ఎడిటోరియల్

## కర్త, కర్మ, క్రియ అంతా సజ్జలే..!

విపక్షం వైసీపీలో ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర చాలా కీలకంగా మారుతుంది. పార్టీ అధికారంలో ఉండగా, ప్రభుత్వ సలహాదారు పదవిలో చక్రం తిప్పిన సజ్జల ఇప్పుడు పార్టీ ప్రధాన కార్యదర్శితోపాటు రాష్ట్ర కోఆర్డినేటర్ పదవిలోనూ కొనసాగుతున్నారు. దీంతో ఆయనపై పార్టీ చాలా బాధ్యతలు మోపింది. ప్రధానంగా విపక్షంలోకి వచ్చి ఏడాది అయిన తర్వాత చేపడుతున్న భారీ కార్యక్రమం విజయవంతం చేసే బాధ్యత సజ్జలకు అప్పగించారు వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి. %ూశ్రీంశీ =ఖుంస% - తుని రైలు ఘటనపై.. సర్కారు బ్యాక్! కూటమి ప్రభుత్వం వచ్చి ఈ నెల 4వ తేదీకి ఏడాది అవుతుంది. గత ఏడాది జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కాగా, వైసీపీ ప్రభుత్వం ఘోరంగా ఓడిపోయిన విషయం తెలిసిందే. అయితే తమ ఓటమికి ప్రధానంగా కూటమి పార్టీల నేతలు ఇచ్చిన బూటకపు హామీలే కారణమని వైసీపీ అధినేత జగన్ విమర్శిస్తున్నారు. తనకంటే ఎక్కువ సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు ఏడాది అవుతున్నా, హామీలు అమలు చేయలేదని విమర్శిస్తున్నారు. ప్రజలను నమ్మించి మోసం చేయడంతోపాటు వెన్నుపోటు పొడిచారని ఆక్షేపిస్తూ కూటమి గెలిచిన జూన్ 4న వెన్నుపోటు దినంగా భావిస్తూ ఆందోళన చేస్తామని వైసీపీ గతంలో ప్రకటించింది. %ూశ్రీంశీ =ఖుంస% - ఐపీఎల్ ఫైనల్ ముందు.. అనుష్కతో డేటింగ్..తీవ్ర ఒత్తిడిలో కోహ్లి.. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యతను పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జలకు అప్పగించారు అధినేత జగన్. గ్రామ, మండల స్థాయి నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆందోళన కార్యక్రమాలను సక్సెస్ చేయాలని కోరుతూ సజ్జల టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కీలక నేత వైవీ సుబ్బారెడ్డితో పాటు జిల్లా అధ్యక్షులు, రీజనల్ కోఆర్డినేటర్లతో సజ్జల టెలీ కాన్ఫరెన్స్ లో మాట్లాడి వెన్నుపోటు దినం నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే ప్రజలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారని చెప్పిన సజ్జల పార్టీ కేడర్ అంతా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా ప్రభుత్వం ఈ ఆందోళన కార్యక్రమాలను అడ్డుకోవాలని చూస్తే న్యాయస్థానాలను ఆశ్రయించాలని నిర్ణయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో ఈ ఆందోళనలను నిర్వహించాలని సూచించారు.

## ఈత పోటీలలో పథకాలు సాధించిన వారిని అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూన్ 3 (వార్తప్రభ)** మే 31 హైదరాబాద్ నల్లగండ్ల ఎపిస్టెమో వికాస్ లీడర్ షిప్ స్కూల్ వారు.అండర్ 16 వరకు నిర్వహించిన ఈతల పోటీలలో జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్ఫౌండర్ పొట్టాబత్తిన పాండురంగారావు. లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించినఈ వేసవి ఈత శిక్షణా తరగతుల లో శిక్షణ పొందిన ముగ్గురు బాలురు, కోచ్ పొట్టాబత్తిన సందీప్ నేతృత్వంలో పోటీలలో పాల్గొని. అద్భుత ప్రతిభ ప్రదర్శించి 2 పసిడి , 7 రజితం, 5 కాంస్యం మొత్తం 14 పతాకాలు సాదించారు, విజేతలను శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య నివాసంలో. శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, శ్రీరాం చిన్నబాబు, విజేతలను విజేతలందరికీ డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్ టీం మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ ప్రెసిడెంట్ మందడపు శ్రీనివాసరావు , జనరల్ సెక్రెటరీ కలి నరేష్, సహాయకులు అడ్డగోటం రమేష్ బాబు, డాక్టర్ సామినేని దీపక్ కుమార్ కుర్ర శ్రీనివాస్ పరిణయం రమాదేవి, గంధం రాంబాబు , తుమ్మడుపు నారాయణ, కో కన్వీనర్ యలదండి శ్రీనివాసరావు , డాక్టర్ సామినేని దీపక్ కుమార్.పిల్లల తల్లిదండ్రులు కూచిపూడి శ్రీనివాసరావు. పాలాది వెంకట అప్పారావు అసోసియేషన్ ప్రతినిదుల కు ప్రత్యేక దాన్యవాదాలు తేలిపారు,కృష్ణా స్విమర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డి.ఎస్.పి. మోటపోతుల కిషోర్ బాబు , అధ్యక్షులుకె.కరుణాకర్ పూర్వ అధ్యక్ష,. కార్యదర్శులు రాటకొండ శ్రీనివాస్ పిన్నెల్లి పాండురంగరావు, ఉపాధ్యాయులు పర్చ లక్ష్మణరావు. తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వేదులపురి సైదా, నోముల రఘు, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కలం చెప్పిన సత్యాలు



పని చేస్తే నవ్వుతూ
ఏదీ కష్టం కాదోయ్!
చిరునవ్వులు రువ్వుతూ
జీవిస్తే నష్టం రాదోయ్!
ఇష్టాన్ని పెంచుకొమ్ము
అదే కదా నీ సొమ్ము
ఆత్మవిశ్వాసాన్ని నమ్ము
చూపించుము గుండె దమ్ము
పొరపాట్లు అతి సహజం
అది మానవ నైజం
దిద్దుకుంటే గౌరవం
అక్షరాల వాస్తవం
పెంచుకో వ్యక్తిత్వం
పంచుకో దైవత్వం
అమూల్యమైనది బ్రతుకున
చాటుకో దాతృత్వం

**గద్వాలసోమన్న,**
సెల్:9866414580

# విజయవాడ ను గుంతలు లేని నగరంగా ఉంచాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం**




**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ను గుంతలు లేని నగరంగా ఉంచాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ రోడ్, లయోలా కాలేజీ రోడ్, బెంజ్ సర్కిల్, వారధి పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఆ ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ, డీసిల్టింగ్ పనులు, పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న గుంతలను ఎప్పటికప్పుడు పూడుస్తున్నప్పటికీ కొత్తగా ఏర్పడుతున్న పాట్ హోల్స్ ను ఎప్పటికప్పుడు గుర్తించి, గుంతలు లేని నగరంగా విజయవాడ నగర పాలక సంస్థను ఉంచాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో ఉన్న డిబ్రిస్ ను, నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. వర్షాకాలం దృశ్య డీసిల్టింగ్ పనులను శరవేగంగా చేస్తూ వర్షపునీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి దీనిపై శ్రద్ధ వహించాలని, నగరంలోని డీసిల్టింగ్ పనులను పూర్తి స్థాయిలో చేసి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ఔట్ ఫ్యాబ్రిక్స్ ఇన్ నినాదాన్ని ఎక్కువగా ప్రచారం చేయండి

● ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి ● పర్యావరణ పరిరక్షణపై అందరికీ అవగాహన కల్పించాలి ● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్లాస్టిక్ అవుట్ ఫ్యాబ్రిక్స్ ఇన్ నినాదాలు చేస్తూ నగరంలో ఎక్కువగా ప్రచారం చేయాలని జూన్ 5, 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవంని ఘనంగా నిర్వహించాలని, ప్రజలకు పర్యావరణ పరిరక్షణ పై విస్తృతంగా అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. మంగళవారం ఉదయం శాఖధిపతులతో, సచివాలయం సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ టెలీ కాన్ఫరెన్స్లో జూన్ 5, 2025న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని సంరక్షించుకునే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.అందులో భాగంగా "ప్లాస్టిక్ అవుట్ – ఫ్యాబ్రిక్ ఇన్" అనే అంశంపై ప్లాస్టిక్ వాడకని తగ్గించే దిశగా, మార్కెట్లలో, పబ్లిక్ ప్లేసెస్ లో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకుండా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు వాడే విధంగా ప్రజలకు, వ్యాపారస్తులకు తెలియపరచాలని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్ సెంటర్ లలో ప్రజల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్ సెంటర్లు ప్రజలకు తెలిసే విధంగా వారికి డోర్ టు డోర్ అవగాహన కల్పించాలని అన్నారు. స్వచ్ఛభారత్ హరిత భారత్ లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల మూడు నియోజకవర్గాలలోను, మొక్కలు నాటే కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, సచివాలయం స్థాయిలో ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగ్యస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# మచిలీపట్నంలో 2కె రన్ లో పాల్గొన్న సినీ హీరోలు.

**చిన్నారులతో స్టెప్పులేసిన మంత్రి కొల్లు రవీంద్ర.**



**మచిలీపట్నం జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్స్ సందర్భంగా భైరవం చిత్ర హీరోలు నారా రోహిత్, మంచు మనోజ్, డైరెక్టర్ విజయ్ చిత్ర యూనిట్ మంగళవారం కోనేరు సెంటర్ లో నిర్వహించిన 2కె రన్ లో పాల్గొన్నారు. కోనేరుసెంటర్ నుండి లక్ష్మీటాకీస్ సెంటర్ వరకు సాగిన 2కె రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న నగర ప్రజలు పాల్గొన్నారు. వారితోపాటు పాల్గొన్న చిన్నారులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర డాన్స్ వేశారు. మొదటగా కోనేరు సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో సినీ హీరో మంచు మనోజ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మంచు మనోజ్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన మచిలీపట్నం రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. బ్రిటిష్ కాలం నాటి పోర్ట్ మళ్ళీ పూర్వ వైభవం తీసుకువచ్చేలా మచిలీపట్నం పోర్టు నిర్మిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సెల్యూట్ చేశారు. యువతను తన మాటలతో ఉత్సాహపరిచారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగం ముగించారు. భైరవం సినిమాలో నటించిన నారా రోహిత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి పర్యటన శాఖ కీలకమని వ్యాఖ్యానించారు. పర్యటకులను ఆకర్షించే విధంగా బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర కు అభినందనలు తెలియజేశారు. మసులా బీచ్ ఫెస్టివల్ ద్వారా మచిలీపట్నం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మచిలీపట్నం కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తు కొల్లు రవీంద్ర కృషి కృషి చేస్తున్నరూ అని అన్నారు. అదేవిధంగా ఇటీవల విడుదలైన మా భైరవం చిత్ర అన్ని థియేటర్లలో దుమ్ము లేపుతోంది అని సినీ నిర్మాత దర్శకులు విజయ్ తెలిపారు. అనంతరం గనుల భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మంచు మనోజ్, నారా రోహిత్ తో కలిసి క్రీడా స్ఫూర్తి కాగడాన్ని వెలిగించారు. మచిలీపట్నం జనసేన పార్టీ ఎంపీ బాలసౌరి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీఆర్ గంగాధర్ రావులతో కలిసి 2కె రన్ లో పాల్గొన్నారు.

# సర్వాంగ సుందరంగా ముస్తాబైన సముద్ర తీర ప్రాంతం

**ప్రత్యేక ఆకర్షణగా సముద్ర జీవుల కళాకృతులు**







**మచిలీపట్నం జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మంగినపూడి బీచ్ జూన్ 6 7 8 తేదీలలో బీచ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ బీచ్ ఫెస్టివల్ సందర్భంగా మంగినపూడి బీచ్ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. చేతి వృత్తి కళాకారులు పెద్ద పెద్ద చేపల ఆకృతులతో పర్యటకులను ఆకట్టుకునే విధంగా బీచ్ ఫెస్టివల్ లో సముద్ర తీరాన ఏర్పాటు చేశారు. డాల్ఫిన్, రొయ్య, చేప, చిలకా కళాకృతులు పర్యటకులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి.పర్యటకులకు ఎండ తీవ్రత తెలియకుండా సముద్రతీరా ప్రాంతాల్లో వివిధ రకాల టెంట్లు వేశారు. ఒకవేళ అనుకోకుండా వర్షం వచ్చిన కార్యక్రమం కొనసాగించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు బీచ్ ఫెస్టివల్ నిర్వాహకులు తెలిపారు. పారాసైక్లింగ్, హెలికాప్టర్ రైడింగ్ పర్యాటకులకు ఆకర్షణగా నిలుస్తోంది. మంచి మంచి రుచులతో వివిధ సముద్ర వంటకాలు ఏర్పాట్లు చేశారు. సంధ్యా సమయమున సాంస్కృతిక కార్యక్రమాలు డాన్స్ ప్రోగ్రాం లు పర్యాటకులకు మంచి వినోదాన్ని కలిగించనున్నాయి. విద్యార్థులు చిన్నారులు ఆడుకునేందుకు సముద్ర తీరాన హార్స్ రైడింగ్, జీప్ డ్రైవింగ్, బోర్డు డ్రైవింగ్ ఇలా అనేక అన్ని సదుపాయాలతో ఆటలను ఆడుకునేందుకు సముద్ర తీరాన్ని ముస్తాబు చేశారు. మూడు రోజులు పాటు జరిగే బీచ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఇతర జిల్లాల నుండి అంతర్ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పర్యటకులు పాల్గొననున్నారు. పర్యటకులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సముద్ర తీర ప్రాంతంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు బీచ్ ఫెస్టివల్ నిర్వాహకులు తెలిపారు

# రైతులకు విత్తనాలు సిద్ధం

**జగ్గయ్యపేట జూన్ 3 (వార్తప్రభ)**వ్యవసాయ పరిశోధన స్థానం గరికపాడు నందు వరి విత్తనాలు బి.పి.టి 5204 (పునాది విత్తనం) అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. 25 కిలోల బస్తా రూ. 1175/- కావలసిన రైతు సోదరులు ఆధార్ కార్డుతో వ్యవసాయం పరిశోధన స్థానని పని వేళలలోసందర్శించి పొందగలరని. అదేవిధంగా కందులు ఎల్. ఆర్. జి 52 (అమరావతి)రకం ధ్రువీకరించిన విత్తనం అమ్మకానికి కలదని. కిలో ఒక ఇంటికి ధర రూ. 140/- అని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత డా. ఎస్. కృష్ణం రాజు తెలిపారు.

## గుర్రం మల్లేశ్వరమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర,ఇరిగినేని, దారపనేని,బైరెడ్డి, గుర్రం



**కనిగిరి జూన్ 3 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం సట్టుమడుగు గ్రామ సీనియర్ రాజకీయ నాయకులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు కీర్తిశేషులు గుర్రం శేషయ్య సతీమణి గుర్రం మల్లేశ్వరమ్మ మంగళవారం మృతి చెందారు. మల్లేశ్వరమ్మ మృతి పట్ల కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఇరిగినేని రవీంద్రబాబు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు మండల టిడిపి నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు వారి కుమారులు గుర్రం రామసుబ్బారావు, నరేంద్ర, కుమార్తె రమణమ్మ, కీర్తిశేషులు గుర్రం శేషయ్య సోదరుని కుమారులు గుర్రం నాగేశ్వరరావు, గుర్రం రమేష్ లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లేశ్వరమ్మ మృతి పట్ల చిలంకూరు మాజీ సర్పంచ్ యరశింగు ముసలయ్య, రాజకీయ సీనియర్ నాయకులు పచ్చావా పేరయ్య, దేవరపు డాల్ మాల్యాద్రి, వగ్గంపల్లి టిడిపి నాయకులు చావా సుబ్బారావు, యరశింగు వెంకటేశ్వర్లు, అల్లు శ్రీనివాసులు, నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, దేవరపు మాల్యాద్రి అండ్ బ్రదర్స్, పచ్చావా వెంకటేశ్వర్లు అండ్ బ్రదర్స్, డాక్టర్ కోటపాటి శ్రీ చరణ్, బబ్లు బ్రదర్స్ పామూరు మండల టిడిపి శ్రేణులు, సానుభూతిపరులు మల్లేశ్వరమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మార్కెట్ తరలింపునకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి సహకరించండి



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహంతి మార్కెట్, మ్యాంగో మార్కెట్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ తరలింపునకు విజయవాడ నగరపాలక సంస్థకు సహకరించాలని చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సంజయ్ రత్నకుమార్, ఎస్టేట్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ కే బి ఎన్ ఎస్ లత, ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో చీఫ్ సిటీ ప్లానర్ మహంతి మార్కెట్, మాంగో మార్కెట్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులతో మార్కెట్ తరలింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముందుగా మహంతి మార్కెట్, తదుపరి మ్యాంగో మార్కెట్ అదేవిధంగా రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులను విడివిడిగా పిలిచి వారి మార్కెట్ తరలింపునకు వారికి ఉన్న సమస్యలు తెలుసుకొని వారికి ఎటువంటి సమస్య లేకుండా వారికి ఎటువంటి నష్టం చేకూరకుండా మార్కెట్ తరలింపునకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి విషయాలపై చర్చించారు.ఈ సమావేశంలో మహంతి మార్కెట్, మాంగో మార్కెట్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులు, విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, టౌన్ ప్లానింగ్ మరియు ఎస్టేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగ సాధన తో ఒత్తిడి దూరం

**కే బి ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి**





**విజయవాడ పశ్చిమ, జూన్ 3:(వార్తా ప్రభ ప్రతినిధి)**నిత్యం క్రమం తప్పకుండా యోగ సాధన చేయడం ద్వారా ఒత్తిడిని జయించి చదువు మీద పూర్తి శ్రద్ధ కేటాయించడం సాధ్యమవుతుందని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో యోగ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ అనేక ఒత్తిడిల మధ్య విద్యార్థులు విద్య మీద శ్రద్ధకేంద్రీకరిం చలేకపోతున్నారని, నిత్యం యోగ సాధన చేయడం ద్వారా ఒత్తిడి, అలసట నుంచి విశ్రాంతి పొందవచ్చు అని అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు మాట్లాడుతూ యోగ సాధన ద్వారా మానసిక చైతన్యం తో పాటు శారీరక చైతన్యం కూడా పెరుగుతుందన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డి హేమచంద్రరావు, యోగ శిక్షకులు గౌరీనాథ్ విద్యార్థుల చేత యోగ సాధన చేయించారు. ఎన్ఎస్ఎస్ విభాగం కన్వీనర్ డాక్టర్ కే రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పి.ఎల్ రమేష్, డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.పవన్ కుమార్, ఎం. శాంతి బాబు, పి గౌతమీ దేవి, ఎం. సాంబశివరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈ నెల ఐదో తేదేలోపే సత్సంగ మండల సమావేశాలు పూర్తి చేయాలి

## సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ



**చెరుకుపల్లి మండలం జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చెరుకుపల్లి మండలం పొన్నపల్లి గ్రామంలో శ్రీవత్సవ పీఠంలో మంగళవారం సమరసత ఫౌండేషన్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఐదు లోపు మండల సమావేశాలు పూర్తి చేయాలని 14 వ తేదీన రెండవ శనివారము సత్సంగం కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే జూన్ 6వ తేదీ 21వ తేదీన ఏకాదశి రోజుల్లో నగర సంకీర్తన 9వ తేదీన జేష్ఠ శుద్ధ త్రయోదశి రోజున శ్రీ చత్రపతి శివాజీ పట్టాభిషేక మహోత్సవము జరిగిన రోజులు కాబట్టి ఆ తారీఖున ప్రతి గ్రామంలో మండల కమిటీ సభ్యుల ద్వారా చత్రపతి శివాజీ కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలు సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా పరియోజన ప్రముఖ పడమటి వెంకటేశ్వరరావు, పంతుల ఫణి గోపాల్ శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పడమటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 8వ తేదీన ఆది జాంబవంతుల పరియోజన సమావేశాలు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు సమీపంలో ఉన్న కైకరం గ్రామంలో ఏర్పాటు చేస్తున్నారు. కాబట్టి మండలానికి ఇద్దరూ లేదా నలుగురు సభ్యులను హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ సహకన్వీనర్ మాతృమూర్తి శ్రీమతి మందపాకల గురులక్ష్మి మాతృమూర్తులు కాటూరు మాణిక్యం బొర్రా సీతామహాలక్ష్మి మన్యం రమణమ్మ రేపల్లె సబ్ డివిజన్ కన్వీనర్ చింతల మురళీకృష్ణ పాల్గొన్నారు. అనంతరము హనుమత్ చాలీసా పారాయణం నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీ వారికి ఒకరోజు శిక్షణ



**జగ్గయ్యపేట జూన్ 3 (వార్తప్రభ)** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీ వారికి ఒకరోజు శిక్షణ ఈనెల 12వ తారీకు నుండి పాఠశాలలు పున ప్రారంభం అవుతున్న సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం హెల్పర్లతో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎల్ చిట్టిబాబు ఎంఈఓ అధ్యక్షతన జగ్గయ్యపేట బాలుర పాఠశాల నందు ట్రైనింగ్ ఇవ్వడమైనది. ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమలు జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా మీరందరూ సుచీ శుభ్రతగా ఉండాలని ప్రతి పాఠశాలలో వంట పాత్రలను వేడి నీళ్లతో కడిగి వంట చేయవలెనని. ప్రతి విద్యార్థికి కడుపునిండా మెనూ ప్రకారం భోజనం పెట్టవలెనని మరియు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం వేడివేడిగా తయారుచేసి విద్యార్థులకు వడ్డించవలసినదిగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమాన్ని టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీ వారు స్పాన్సర్ చేసినారు వారి ప్రతినిధిగా శిరీష మరియు 62 పాఠశాలల కుకింగ్ ఏజెన్సులు మరియు హెల్పర్లు పాల్గొనడం అయినది.

## కాకర్లమూడి పాలెం లో కిశోరి వికాస కార్యక్రమం



**పెదన జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెదన మండలంలోని కాకర్లమూడిపాలెం లో కిసోరి వికాస వేసవి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఎన్ రాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలకు కౌమార దశ అతి ముఖ్యమైనది అన్నారు. ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని చెప్పారు. నాణ్యమైన విద్య వల్ల బాలికల భవిష్యత్తుకు బంగారు బాట చేసుకోవచ్చని తెలిపారు. అలాగే హక్కులు లింగ సమానత్వం గురించి కూడా సమగ్రంగా తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. సిడిపిఓ సముద్రవేణి కూడా మాట్లాడుతూ బాలికల సమగ్ర భివృద్ధి కోసం చేపట్టవలసిన చర్యల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రావణ కుమారి అంగన్వాడీ కార్యకర్త విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 50 శాతం రాయితీపైన పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగా పిల్లి పెసర విత్తనాలను అందజేసిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూన్ 3 (వార్తప్రభ )**పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు జగ్గయ్యపేట మండలంలోని రైతులకు 50 శాతం రాయితీపైన పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, పిల్లిపెసర విత్తనాలను స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ) పంపిణీ చేయడం జరిగింది.మండలానికి జీలుగ 130 క్వింటాల్లు, పిల్లిపెసర 50 క్వింటాల్లు మిక్సడ్ కిట్స్ (జీలుగ 4కేజీ, జనము 4కేజీ, పిల్లిపెసర 2 కేజీ) 5 క్వింటాల్లు పంపిణీ రావడం జరిగిందని, సబ్సిడీ వివరములు జీలుగ క్వింటాలు కి రూ 6150/-, పిల్లిపెసర రూ 9000/- ఇవ్వడం జరుగుతుందని తెలియచేసారు.అదే విధంగా ప్రకృతి వ్యవసాయం వారు పి ఎం డి ఎస్ కిట్స్ ని కూడా రైతులకు సరఫరా చేయడం జరిగింది.రైతులు పచ్చి రొట్ట పైరు వేసి 50శాతం పూత దశలో నేలలో కలియదున్నటం వలన నేల సారం పెరిగి భూమిలో నత్రజని శాతం పెరుగుతుందని తెలియచేసారు. రైతులు అందరూ ప్రకృతి వ్యసాయం పై అడుగులు వేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కట్టా నరసింహారావు, మైనేని రాధాకృష్ణ,యానాలా గోపి,కానూరి కిషోర్, తోట నాగమల్లేశ్వరరావు, ఏ డి ఏ భవాని, AO వరలక్ష్మి,ఏ డి ఏలు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ

**- దివ్యాంగులు, వృద్ధులు చౌక ధరల దుకాణాలకు రావొద్దు - ఇళ్లవద్దకే వారికి రేషన్ అందజేయడం జరుగుతుంది- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**



**విజయవాడ, జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అత్యంత పారదర్శకంగా కార్డుదారులకు రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరుగుతోందని.. దివ్యాంగులు, 65 ఏళ్లుపైబడిన వృద్ధులు చౌక ధరల దుకాణాలకు రావొద్దని.. వారి ఇళ్లకే డీలర్లు వచ్చి సరుకులు అందజేస్తారని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.మంగళవారం విజయవాడలోని సీతారాంపురం ఎల్వీ శాస్త్రి వీధిలోని 65 ఏళ్లు పైబడిన కార్డుదారుని ఇంటికే డీలరు వెళ్లి సరుకులు అందించే ప్రక్రియలో జేసీ ఇలక్కియ పాల్గొన్నారు. అనంతరం 225 నంబరు రేషన్ దుకాణాన్ని తనిఖీచేసి, సరుకుల పంపిణీ స్థితిగతులను పరిశీలించారు. సమాచారంతో కూడిన డిస్ప్లే బోర్డులను, క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఇచ్చేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీలోగా కార్డుదారులకు సరుకులు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని.. అదేవిధంగా దివ్యాంగులు, 65 ఏళ్లుపైబడిన వృద్ధులకు అయిదో తేదీలోగానే ఇళ్లవద్దే రేషన్ అందించడం జరుగుతుందని, ఆందోళన చెందవద్దని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ పేర్కొన్నారు.జేసీ వెంట సర్కిల్ - 2 ఏఎస్‌వో వి.శ్రీనివాసులు, సెంట్రల్ తహసీల్దార్ ఎం.వెంకటరామయ్య, ఆర్ఐలు భగీరథ, మణికంఠ, కృష్ణ, వీఆర్‌వోలు ఉన్నారు.

## శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో జాబ్ మెళాకు విశేష స్పందన.



**చల్లపల్లి: అవనిగడ్డ: జూన్ 3(వార్తాప్రభ ప్రతినిధి)** స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మెళాకు విశేష స్పందన లభించింది.మంగళవారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ పి.రమేష్ బాబు పర్యవేక్షణలో 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించగా చల్లపల్లి పరిసరప్రాంతాలకు చెందిన 383 ఉద్యోగార్థులు హాజరైయ్యారు.వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 63 మందిని కంపెనీలు ప్రతినిధులు ఎంపిక చేశారు.ఎంపికైన అభ్యర్థులకు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు , ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ, కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివరామ ప్రసాద్,విజయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీం లో చేతులమీదుగా అక్కడికక్కడే జీతభత్యాలు పొందుపర్చిన నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆహూతులను మాట్లాడుతూ సాధించిన ఉద్యోగంలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగుల కోసం జాబ్ మేళాను నిర్వహించిన శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని , ప్రిన్సిపాల్ ను ఆహూతులు అభినందించారు.ఎంపికైన అభ్యర్థులకు కనిష్టంగా రూ 16000లు కాగా రూ 34000లు గరిష్ట వేతనంగా ఉంది.కార్యక్రమ నిర్వహణలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది సహకారం అందించారు.

# ప్రేమను పంచుదాం!





ఓ మిత్రమా
అది ఓ చిరుసహాయమే కావొచ్చు
కానీ "ఆకలి కొలిమి" రగిలే వేళ
తినడానికి తపించే ఆ పిల్లలకది
అమృతంతో
కూడిన "అక్షయబిక్ష"..!
ధరపెట్టి కొనలేని దుస్థితిలో
తీరని ఆశలతో తపించే
ఆ అనాధ బాలల ఆకలి తీరితే
వారి
కళ్లలో వెలుగుతాయ్..!
కోటిదీపాలు...
చిరిగిన చొక్కాల మధ్య
తిరిగే మురికి ముఖాలు
మెరుస్తాయ్...!
పున్నమి నాటి చంద్రబింబాల్లా...
వారి గుప్పెడు గుండెలో
ఉన్నది కొండంత
ఆనందం...వారి
పెదవులపై విరిసిన నవ్వుల్లో
కురిసేది
వేలాది ఆశీర్వాదాల
పరిమళాలే..!
ఆ నవ్వుల్లో దాగివుంది
అంతులేని సంతోషమే
అది మనిషి పొందగలిగిన
పరమానందపు పరాకాష్టే..!
ఆ అమాయకపు బాలల
ఆశీస్సులు పొందినవారు
అదృష్టవంతులే
దీర్ఘాయుష్మంతులే..!

అన్నదానం రక్త దానం విద్యా
దానం
వంటి సత్కార్యాలు
తలపెట్టాలంటే
మనిషిలో మానవత్వం మెరుపై
మెరవాలి
ద్రవించే దయార్ద్ర హృదయం
కావాలి
ఏ
మహత్కార్యమైనా...సద్బుద్ధితో...
సద్భావనతో సత్సంకల్పంతోనే
సాధ్యం..!
ఆశపడి...భ్రమపడి...శ్రమపడి
అష్టకష్టాలుపడి కోట్లు కోట్లు
ఆర్జించినా
కన్నుమూస్తే కడకు మనిషికి
మిగిలే ఆస్తి
శ్మశానంలో ఆరడుగుల స్థలం...
పిడికెడు బూడిద...ఒక పాలరాతి
సమాధి.
ఔను మనకు
ప్రియాతి ప్రియమైన
మన ప్రాణానికి ప్రాణమైన
చేతిలోని
సెల్‌ఫోన్ సైతం మన వెంట
రాదాయే...
ఇదిసత్యం ఎవరూ కాదనలేని
నగ్నసత్యం
-"కవి రత్న"
**పోలయ్య, కూకట్ పల్లి**
అత్తాపూర్ హైదరాబాద్

# జగన్ గంజాయి బ్యాచ్ ప్రోత్సహిస్తున్నాడా..?

- **గంజాయి రౌడీ మూకల ను పరామర్శించటం సిగ్గుచేటు**
- **జగన్ పాలనలో ప్రజలకు నరకం**
- **టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....**



**అమరావతి జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు జగన్ పాలనలలో నరకం చూపించారని, గంజాయి అమ్మే రౌడీ ముకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గొడవలు పెట్టే క్రిమినల్ ని పలకరించడానికి రావటం సిగ్గుచేటు అన్నారు. సంఘవిద్రోహ శక్తులను జగన్ ప్రోత్సహిస్తున్నారని, జగన్ తెనాలి వెళ్లి క్రిమినల్స్ ను పరామర్శించడం దుర్మార్గమైన చర్య అన్నారు. గంజాయి ముఠాను పరమర్శించడం గంజాయి బ్యాచ్ నీ జగన్ ప్రోత్సహిస్తున్నారా ఆయన ప్రశ్నించారు. జగన్ పాలనలో ఎంతో మంది మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయని వారిని జగన్ ఎందుకు పరామర్శించలేదని ఆయన ప్రశ్నించారు. శవం కనబడితే చాలు వైసిపి నాయకులు రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. క్రిమినల్స్ పోలీసులపై దాడి చేస్తే చర్యలు తీసుకోవటం తప్పేంటి అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ల జగన్ విధ్వంసం సృష్టించాడని ఆయన విమర్శించారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ నడిరోడ్డుపై బట్టలిప్పి చిత్రహింసలు చేసి కొట్టి చనిపోయేంతవరకు వేధించలేదా అని ఆయన ప్రశ్నించారు. రాజమహేంద్రవరంలో ఇసుక దోపిడీ చేస్తుంటే ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్ ను పోలీస్ స్టేషన్ లో శిరోముండనం చేయలేదా, కాకినాడలో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అతి దారుణంగా ఎమ్మెల్సీ అనంత బాబు చంపి డోర్ డెలివరీ చేస్తే కనీసం దళిత డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించలేదని ఆయన విమర్శించారు. పులివెందులలో నాగమణి అనే మహిళని హత్య చేస్తే ఎందుకు పరామర్శించలేదని ఆయన ప్రశ్నించారు. మంగళగిరి మండలం కృష్ణాపాలెంలో దళిత రైతులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయించి రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపలేదా అని ఆయన ప్రశ్నించారు. అమరావతి రాజధాని కోసం అందోళన చేస్తున్న మహిళలపై చిత్రహింసలు పెట్టి పోలీసుల బూటుకాళ్లతో తన్ని ఇబ్బందులు పెట్టలేదా వారిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టలేదా,అని ఆయన విమర్శించారు. జగన్ పాలనల్లో ఎంతోమంది హత్యాచారానికి గురయ్యారని ఆయన విమర్శించారు. నేడు జగన్ రౌడీమూకలకు వత్తాసు పలుకుతూ ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు తెనాలి వెళ్లారా అని ఆయన ప్రశ్నించారు. తెనాలిలో రౌడీ మూకలు ఆగడాలను ప్రశ్నించిన కానిస్టేబుల్ పై దాడి చేయలేదా ఆ కానిస్టేబుల్ భార్య కూడా ఒక దళితురాలే కదా ఆమెను ఎందుకు జగన్ పరామర్శించలేదని ఆయన ప్రశ్నించారు. రాత్రి సమయాల్లో రోడ్లపై బైకులతో విచ్చలవిడిగా తిరుగుతూ ఎంతో మంది పోలీసులపై దాడి చేశారంటే ప్రజలకు రక్షణ ఎవరు కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం, ఉనికిని చాటు కోవడం కోసమే జగన్ రౌడీమూకలకు కొమ్ము కాస్తూన్నారని ఆయన విమర్శించారు. రౌడీలకు, గుండాలకు జగన్ ఈవిధంగా మద్దతు ఇవ్వడం అంటే సమాజంలో రౌడీయిజాన్ని, గూండాయిజాన్ని ప్రోత్సహించినట్లే అని పాతర్ల రమేష్ అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం నెరవేరేలా రేషన్ డీలర్లు సహకరించాలి

**విజయవాడ పశ్చిమ తహశీల్దార్ ఇంతియాజ్ పాషా**




**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చడానికి రేషన్ షాపుల డీలర్లు సహరించాలని విజయవాడ పశ్చిమ తహశీల్దార్ ఇంతియాజ్ పాషా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల లబ్దిదారుల కోసం కొన్ని సంస్కరణలు చేపట్టిన విషయం తెల్సిందే. ఐతే వాటిల్లో అతి ముఖ్యమైనది 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటికే రేషన్ సరుకులు అందించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ కార్యక్రమం తూ చా తప్పకుండా అమలుకు చేయడానికి అధికారులు రంగంలో కి దిగారు. దానిలో భాగంగా భవానీపురంలో డీలర్లువినియోగదారుల కు అందించే సేవలు పై దృష్టి సారిస్తున్నారు. తనిఖీ లు చేస్తున్నారు. నిత్యావసర సరుకులు అందజేసే విధానాన్ని విజయవాడ పచ్చిమ తహశీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషా స్వయంగా తనిఖీలు నిర్వహించారు. విజయవాడ పశ్చిమ లో హెచ్ బి కాలనీ లో పలు షాపుల్లో ఈ తనిఖీ లు నిర్వహించిన వెస్ట్ తహశీల్దార్ పాషా ప్రభుత్వం లక్ష్యం కి అంతరాయం రాకుండా డీలర్లు సేవలు అందించాలని ఆదేశించారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ కు శివాజీ విగ్రహావిష్కరణకు ఆహ్వానం



**జగ్గయ్యపేట జూన్ 3 (వార్తప్రభ)** పట్టణంలోని దుర్గాపురం, తొర్రకుంటపాలెం ప్రాంతంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు శివాజీ విగ్రహ కోర్ కమిటీ ప్రతినిధులు ఆహ్వానాన్ని అందజేశారు. మంగళవారం విజయవాడ సెక్రటేరియట్ లో మంత్రి చాంబర్లో రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ ను విగ్రహ కమిటీ ప్రతినిధులు నోముల రఘు,పిన్నం వెంగళరావు, పబ్బతి నరేంద్ర,, సంక భాస్కర్, అల్లి రవిచంద్, జగ్ తాప్ విష్ణువర్ధన్ లు కలసి ఈనెల తొమ్మిదో తారీకు చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహం ఆవిష్కరణలో పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమారులను శాలువాతోఆత్మీయ సన్మానం నిర్వహించి శివాజీ మహారాజ్ మెమొంటోను అందజేశారు

## సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూన్ 3 (వార్తప్రభ)**పట్టణంలో జి.వి.జె జడ్పీహెచ్ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లో మే నెల 1 తేదీ నుండి కృష్ణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కోచ్ రాజేంద్ర నిర్వహించిన సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు జూన్ 1 వ తేదీ నాటికి ముగియడంతో నెల రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు మంగళవారం పార్టిసిపేట్ సర్టిఫికెట్స్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రోజు ప్రాక్టీస్ చేస్తే తప్ప క్రికెట్ లో రాణించడం సాధ్యం కాదు అని అన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ ఆటల పట్ల మక్కువ పెంచుకొని ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల ప్రతి మనిషికి మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు.క్రీడల్లో క్రికెట్, ఫుట్బాల్ లాంటివి ఆడాలంటే చాలా శ్రమతో కూడుకున్న ఆటలని, వీటిలో ప్రతి ఒక్కరూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలంటే ప్రతి రోజు ప్రాక్టీస్ చేయాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నోముల రఘు, కోచ్ రాజేంద్ర, బి.వి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై సోలార్ ఫెన్సింగ్ అందించాలి



**రెడ్డిగూడెం జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:కోతుల సమస్య నుండి పంటల రక్షణ కోసం సబ్సిడీపై రైతులందరికీ సబ్సిడీపై సోలార్ ఫెన్సింగ్ అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యం మాధవరెడ్డి, కృష్ణారెడ్డి కోరారు. రెడ్డిగూడెం అమర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ మండలంలో రైతులు వేసే పంటకు కోతుల వలన ఇబ్బందులు ఎదురౌతున్నాయని, కోతుల భారినుండి పంటలకు రక్షణగా సోలార్ ఫెన్సింగ్ వేసుకునేందుకు 60% సబ్సిడీతో ఎస్సీ రైతులకు 90%రాయితీతో సోలార్ ఫెన్సింగ్ అందజేయాలని వారు కోరారు. పంటలనే కాకుండా, పశువుల కోసం వేసుకునే పచ్చ గడ్డిని కూడా కోతులు పాడు చేస్తున్నాయని తెలియజేసారు. కనుక కోతుల భారినుండి పంటలకు, జనాలకు రక్షణ కల్పించాలని వారు కోరారు.

# జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల ఫెన్సింగ్ తొలగింపు పై జర్నలిస్టుల ఆగ్రహం





**శేరిలింగంపల్లి,జూన్ 3 (వార్తాప్రభ)** :శేరిలిం గంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు .స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టగా,సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు.ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు.శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలోనే కేటాయించిన విషయం తెలిసిందే.రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి,పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖడీలు ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు.సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్ కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు.దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి,జర్నలిస్టుల ఇళ్ల స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు.విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనులను అడ్డుకొని మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు.ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు.దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగించడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్,టెంజు కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.

# గూడు కోసం గోడు

**● ఇళ్ల స్థలాలు కోసం కదిలిన పేదలు.. ● ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు..... ● హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం... ● సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు, పవన్ తుంగలో తొక్కారు... ● ఇది ఆరంభం మాత్రమే హామీలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం... ● ఇళ్ల స్థలాలు కోసం చేపట్టిన ధర్నాలో స్పష్టం చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ**



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నేరవేర్చాలని నిరుపేదలు కదిలారు. గూడు లేక నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని తమ గోడును వెలబుచ్చేందుకు రోడ్డెక్కి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారాం కోసం నిరంతరం పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షంగా పోరాడేందుకు ఇళ్ల స్థలాలు సాధనకై ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం విజయవాడలోని తాహశీల్దారు కార్యాలయం వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన ప్రజల నుంచి అర్జీల స్వీకరణ చేపట్టారు. పార్టీ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్ర జెండాలు, ప్లకార్డులు చేత పట్టుకుని ఇవ్వాలి..ఇవ్వాలి..ఇళ్ల స్థలాలు... ఇంటి నిర్మాణం కోసం రూ 5లక్షలు కేటాయించాలి...అమలు చేయాలి సూపర్ సిక్స్ వాగ్దానాలు.... టిడ్కో ఇళ్లు వెంటనే కేటాయించాలి అంటూ పేదలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నిక సమయంలో ప్రజలను రెచ్చగొట్టే వాగ్దానాలు చేసి అధికారం దక్కిన తరువాత వాటిని పూర్తిగా గాలికోదిలేసి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు మేలు చేసేందుకు పాలన విధానాలను మార్చకుండా సొంత ఏజెండాతో పాలన సాగిస్తూ పేద ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతున్నారని మండిపడ్డారు. అధికారంలో లేనప్పుడు ఒకమాట అధికారంలోకి వచ్చిన తరువాత మరోకమాట మాట్లాడటం చంద్రబాబుకు పరిపాటిగా మారిందని దుయ్యబట్టారు. అధికారం చేపట్టి సంవత్సరం అవుతున్న సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలు చేయకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని నిలదీశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇష్టరీతగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఎన్నో వాగ్దానాలు చేశారని అందులో ప్రధానమైనది ఇళ్ల స్థలాలు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లు , ఇంటి నిర్మాణం కోసం రూ 4లక్షల ఇస్తామని ప్రజలను నమ్మించి అధికాలోకి వచ్చారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క స్థలమైన కేటాయించరా అని ప్రశ్నించారు..? పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గత నాలుగు నెలలుగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామని.. అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కుడా లేకుండా పోయిందన్నారు. కోట్లాది రూపాయిలతో నిర్మించిన టిడ్కో ఇళ్లు నిరూపయోగంగా ఉన్నాయని అర్హులైన లబ్దిదారులతో పెద్దఎత్తున డబ్బులు కట్టించుకుని పంపిణీ చేయకుండా వదిలివేయడం దుర్మార్గమన్నారు. కేవలం విజయవాడ పరిధిలో దాదాపుగా 6,800 టిడ్కో ఇళ్లు ఉన్నాయని గత 10 సంవత్సరాలుగా అర్హులైన వారికి ఇల్లు ఇవ్వకుండా వదిలేశారన్నారు. కేంద్ర ఇచ్చే ఇంటి నిర్మాణ సాయాన్ని పెంచమని ఇటీవల రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రిని అడిగితే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇవ్వడానికి ముందుకు రావడంలేదని చెబుతున్న పరిస్థితి ఉందన్నారు. గతంలో జగన్‌కు అనేక సూచనలు చేశామని ఇళ్ల స్థలాలు అంశంలో పేదలకు నివాసయోగ్యంగా ఉండే విధంగా పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇవ్వమని సూచించిన ఆయన తమ మాట వినకుండా ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకున్నాడని తెలిపారు. చివరికి ఎందుకు పనికి ప్రదేశాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించిన స్థలాలు నివాసానికి ఆమోదయోగ్యంగా లేవన్నారు. గత ప్రభుత్వం ఇంటికి ఒక్కరికే ఇచ్చాడని తామ తల్లికి వందనం పేరిట రూ 15వేలు అందరికీ ఇస్తామని ప్రభుత్వ పెద్దలు పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నారని విద్యా సంవత్సరం పూర్తి%oయి%ట్నున ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రూ 15వేలు కాదు కేవలం ఒక విద్యార్థికి రూ5 వేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ అధికారులు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రతి మహిళకు రూ. 1500, యువతకు నిరుద్యోగ భృతి రూ.3వేలు, రైతన్నకు రూ. 25వేలు ఇస్తామని చెప్పిన హామీలు ఏమైపోయాని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో డీఎస్సీపై తొలి సంతకం చేసి మరుగన పడేసి సంతర్సం తరువాత 16వేలు టీచర్స్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60లక్షల మంది అభ్యర్థులు డీఎస్సీకి అప్లై చేసుకున్నారని తెలిపారు. లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఇప్పటి వరకు నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు మేరకు అమలు చేయకపోతే ఇది అరంభం మాత్రమేనని రాబోయే రోజుల్లో వామపక్షాలతో పాటు తమతో వచ్చే పార్టీలను కలుపుకుని పెద్దఎత్తున రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల కోసం పేదల వద్ద వేలాది రూపాయిలు కట్టించుకని ఇప్పటి వరకు ఇళ్లు పంపిణీ చేయకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. పేదవాడి రెక్కల కష్టంతో కట్టిన డబ్బులను ప్రభుత్వాలు జల్సా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. ఓట్లు వేసిన వేయకపోయిన మండుటెండల్లో ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం కమ్యూనిస్టులు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. నగరంలోని పశ్చిమ నియోగజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గాలికివదిలేసి విదేశాల్లో, ఇతర ప్రాంతాల్లో పర్యటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేవలం టూరిస్టు ఎమ్మెల్యేగా మారిపోయడని ఇలాంటి వ్యక్తులకు ఓట్లు వేసి గెలింపించుకున్నామని అన్నారు. ఓట్లు వేసి గెలిపింని ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లును సమస్యలు పరిష్కారానికి చొక్కపట్లుకుని నిలదీయాలని పిలుపునిచ్చారు. నేడు ప్రభుత్వాలు ప్రతి పథకం మహిళా పేరుతో వస్తున్నాయని, దీనికి కారణంగా భారత్ కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన నినాదమేనని గుర్తు చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని ప్రకటించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు తమ పోరాటం ఆగదని, నిరసనలు, ధర్నాలు చేసి అవసరమైతే అరెస్టులు, జైళ్లకు వెళ్లడానికైనసిద్ధమేనన్నారు.పార్టీ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్ ఇచ్చిన హామీలు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు అమలు చేయాలని గతంలో కలెక్టర్‌కు పెద్దఎత్తున అర్జీలు సమర్పించడం జరిగిందని ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేకపోడం దుర్మార్గమన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన టిడ్కో ఇళ్లు పంపిణీ ఇప్పటివరకు జరగడంలేదని ఇళ్లు శిధిలావ్యస్తకు చేరకున్నాయని తెలిపారు. నగర పార్టీ సహాయ కార్యదర్శిలు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, బుట్టి రాయప్ప,మూలి సాంబశివరావు,కె.వి భాస్కరరావు,తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ,కొట్టు రమణారావు,అప్పరబోతు రాము, తదితర నాయకులు, కార్యకర్తలు, ఇళ్లులేని నిరుపేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శరవేగంగా పులి వాగు గండ్లు పూడ్చివేత

**● వెలగలేరు వద్ద యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న గండ్లు పూడ్చివేత పనులు ● కాంట్రాక్టర్ రమణ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే 70 శాతం పనులు పూర్తి ● గండ్లు పూడ్చివేత పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్న ఇరిగేషన్ ఉన్నతాధికారులు ● గండ్లు పూడ్చివేత పనులు పూర్తయితే విజయవాడకు వరదముప్పు తప్పినట్లే...**



**జి.కొండూరు:జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వేరలేరు గ్రామ శివారులో పులి వాగు గండ్లు పూడ్చివేత పనులు శరవేగంగా జరుగుతున్నాయి.వర్షాకాలం కావడంతో మరోసారి విజయవాడకు వరద ముప్పు లేకుండా చేయడంకోసం మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ప్రత్యేక చొరవ తీసుకొని పులి వాగుకు ఏర్పడిన గండ్లు పూడ్చేందుకు నిధులు మంజూరు చేయించారు.సుమారు రూ.2.42 కోట్లు అంచనా వ్యయంతో రూ.1 కోటి 51 లక్షల అగ్రిమెంట్ తో కాంట్రాక్టర్ కె.వి.రమణారెడ్డి ద్వారా యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించారు.ఇప్పటికే 60 శాతం పనులు పూర్తి కాగా మరో 4, 5 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ రమణా రెడ్డి వెల్లడించారు.గతేడాది ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో సంభవించిన వరద తాకిడికి చెరువులు తెగి ఆ వరద నీరు పులి వాగుకు చేరడంతో పులివాగుకు గండ్లు పడ్డాయి.ఈ వరద మొత్తం బుడమేరు వాగులో కలవడంతో వరద పోటు ఎక్కువ అయ్యి బుడమేరు డైవర్షన్ ఛానల్(బి డి సి) కి గండ్లు పడ్డాయి.దీంతో బుడమేరుకు సమీపంలో ఉన్న విజయవాడ వరద ముంపుకు గురైన విషయం తెలిసిందే.ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది.సుమారు 650 మీటర్లు మేర పులివాగుపై 6 నుంచి 7 గండ్లు పడ్డాయి. వీటిలో కొన్ని భారీ గండ్లు ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు గండ్లు పూడ్చివేత పనులు పర్యవేక్షిస్తున్నారు. నాలుగు జెసిబి మిషన్లు, 25 లారీలను ఏర్పాటు చేసి కాంట్రాక్టర్ గండ్లు త్వరితగతిన పూడ్చే పనిలో నిమగ్నమయ్యారు. పనులు వేగంగా జరుగుతుండటం పట్ల ఇరిగేషన్ అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన దిగుబడి సాధించవచ్చు.

**- డిఏవొ డిఎంఎఫ్ విజయకుమారి**



**మైలవరం:జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమై న దిగుబడి సాధించవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారి డి.ఎం.ఎఫ్ విజయకుమారి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండల పరిధిలోని పొందుగల గ్రామంలో షేక్.ఇస్మాయేల్ వద్ద నుంచి ప్రకృతి వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రం కొరకు ఎంపిక చేసిన పొలంలో ప్రిమాన్ సూన్ డ్రై సోయింగ్ పద్ధతిలో 30 రకాల విత్తనాలు వెదచల్లే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కె. సంధ్యారాణి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన విజయ కుమారి మాట్లాడుతూ పీఎండీఎస్ పద్ధతిలో సజ్జలు, జొన్నలు, కందులు, ఉలవలు, కొర్రలు, జీలుగ, పెసర, మినుములు వంటి 30 రకాల విత్తనాలు కలిపి బీజామృతం ద్వారా విత్తన శుద్ధి చేసి ఘన జీవామృతంతో కలిపి వెదజల్లినట్టైతే భూమికి పచ్చిరొట్టగా ఉపయోగపడి అన్ని రకాల పోషకాలు ప్రధాన పంటకు అందుతుందని తెలియజేశారు.అలాగే భూమి అన్నివేళలా కప్పబడి ఉంటుందని తద్వారా ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన దిగుబడి సాధించడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ జె.శాంతకుమారి,ఎన్ ఎస్ ఏ సింధు,వీఏఏ లు ఐసీఆర్ పీ లు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో నవగ్రహ ప్రతిష్ఠ



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 'శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం,ఇంద్రకీలాద్రి పై మంగళవారంనవగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.పవిత్ర ఇంద్రకీలాద్రి క్షేత్రంలో శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణం లో నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా మంగళవారం ఉదయం 7.30 నుండి విఘ్నేశ్వర పూజ, రుత్విక్ వరుణ, పుణ్యాహ వచనము, అఖండ దీపారాధన, అంకురార్పణ, క్షీరాధి వాసం కార్యక్రమాలు వైభవం గా జరిగాయి. సాయంత్రం 4 నుండి మంటప పూజలు, మూల మంత్ర హవనములు, అధివాసములు జరిగాయి.ఈ కార్యక్రమం లో ఆలయం కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు శ్రీ దుర్గా ప్రసాద్, శ్రీ మల్లేశ్వరశాస్త్రి, ఉప ప్రధాన అర్చకులు శ్రీ కోట ప్రసాద్, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.



# నిబద్ధతగల నేత రాజ్యసభ ఎంపీ పాకా సత్యనారాయణ

**కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ**



**మండవల్లి జూన్ 3 (వార్తా ప్రభ)** ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన పాకా సత్యనారాయణ నిబద్ధత గల నేత అని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు భారతీయ జనతా పార్టీలో లభిస్తుందని దానికి నిదర్శనం పాకా సత్యనారాయణ అని కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, ప్రభుత్వ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ , ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ లు ప్రశంసించారు.మంగళవారం మండవల్లి మండలం లోకుమూడి దత్త ఆశ్రమం నందు కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలగాని నాగరాజు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణకు గజమాల వేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, ప్రభుత్వ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ , ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రథమంగా ఏలూరు రోడ్డులోని సివిఎన్ఆర్ గార్డెన్స్ నందు రాజ్య సభ సభ్యులు కాన్వాయ్ కు స్వాగతం పలికారు. ఈ సభకు రాష్ట్ర గౌడ్ సంఘ నాయకులు పరసా ఏడుకొండలు సభాధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని, దాన్లో భాగంగానే పాక సత్యనారాయణకు రాజ్యసభ ఎంపీ కేటాయించి బీసీలకు పెద్దపీట వేసిందన్నారు. దేశ ప్రయోజనాలే బిజెపి లక్ష్యమన్నారు. అదేవిధంగా తనకు, రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ పార్టీలో చేసిన సేవా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు, గౌడ సంఘ నాయకులు పరసా వీర్రాజు, మేకా నాగేశ్వరరావు, పోసిన పాపారావు గౌడ్, వేంద్ర నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.......

# సోలార్ విద్యుత్ కు సలామ్

**● మహిళా సంఘాల సభ్యుల ఇళ్లపై సోలార్ ప్లాంట్లు**
**● ఏటా లక్ష మంది సభ్యుల ఇళ్లపై ఏర్పాటు**
**● పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ యూనిట్లు**
**● స్త్రీనిధి సమాఖ్య కింద ఏటా లక్ష మందికి రుణసాయం**
**● అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు**
**● 2050 నాటికి 100 కోట్ల మందికి స్థిర ఆదాయం**





సోలార్ ప్లాంట్లు సౌర శక్తిని విద్యుత్ శక్తిగా మార్చే సౌర విద్యుత్ కేంద్రాలు. ఈ ప్లాంట్లు సూర్య కిరణాలను ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి, ఇది పర్యావరణానికి హానికరమైనది కాదు. సోలార్ ప్లాంట్లు గృహాలు, పరిశ్రమలకు విద్యుత్తును సరఫరా చేస్తాయి, పునరుత్పాదక శక్తి వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తికి ఒక ఉత్తమ మార్గం. తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యుల ఆదాయాన్ని పెంచడానికి, విద్యుత్ భారాన్ని తగ్గించడానికి పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయనుంది. ఏటా లక్ష మంది సభ్యుల ఇళ్లపై వీటిని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. స్త్రీనిధి సమాఖ్య ద్వారా 4 శాతం వడ్డీ రాయితీతో రుణాలు అందిస్తారు. కేంద్రం రూ.78 వేలు రాయితీ ఇస్తుంది. ఈ యూనిట్లు 25 ఏళ్లు పనిచేస్తాయి. ఐదేళ్లలో అప్పు తీరిన తర్వాత 20 ఏళ్లు విద్యుత్ అమ్మకాల ద్వారా ఆదాయం పొందవచ్చు. విద్యుత్ బిల్లుల భారం తగ్గించడం, ఆదాయార్జన, పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయేతర ఇంధనోత్పత్తిని ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలో మొత్తం 64 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఉండగా వారిలో దాదాపు 10 లక్షల మంది ఇళ్లపై సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందని సెర్ప్ సమాఖ్య గుర్తించింది. సౌర విద్యుత్ ఉ త్పత్తి యూనిట్ల ఏర్పాటుకు సన్నాహాలు :: విద్యుత్ బిల్లుల భారం తగ్గించడం, ఆదాయార్జన, పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయేతర ఇంధనోత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులతో సౌర విద్యుదుత్పత్తి యూనిట్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. ఏటా లక్ష మంది సభ్యుల ఇళ్లపై వీటిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. ఇందు కోసం పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)కు చెందిన స్త్రీనిధి సమాఖ్య ద్వారా 4 వడ్డీ రాయితీతో వారికి రుణాలు ఇవ్వాలని భావిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 64 లక్షల మంది మహిళా సంఘాల సభ్యురాళ్లు ఉన్నారు. వారిలో దాదాపు 10 లక్షల మంది ఇళ్లపై సౌరవిద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసే సౌలభ్యం ఉందని సెర్ప్ సమాఖ్య గుర్తించింది.కేంద్రం రూ.78 వేల రాయితీ : మూడు లేదా అంతకంటే ఎక్కువ కిలోవాట్ల ప్లాంటు ఏర్పాటుకు సుమారు రూ.80 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చవుతుంది. కేంద్ర ప్రభుత్వం సూర్యఘర్ పథకం కింద ఈ స్థాయి ప్లాంట్ల ఏర్పాటుకు రూ.78 వేలు రాయితీ ఇస్తోంది. ఈ పథకం కింద మహిళా సంఘాల సభ్యుల ఇంటిపై సౌరవిద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయించేందుకు సెర్ప్ నిర్ణయం తీసుకుంది. దీనికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క ఆమోదం తెలపడంతో సెర్ప్ కార్యాచరణ చేపట్టింది. తొలి ఏడాది లక్ష మంది లబ్ధిదారులను ఎంపిక చేసి, రూ.78 వేల సబ్సిడీ పోను మిగతా మొత్తాన్ని స్త్రీనిధి సమాఖ్య ద్వారా రుణసాయం అందిస్తారు. ప్రస్తుతం రుణాలపై 11శాతం వడ్డీ ఉండగా అందులో 4శాతం రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కింద ఇస్తుంది. మిగిలిన 7 శాతం అయిదేళ్లలో సభ్యులు చెల్లించాలి. ఈ యూనిట్లు 25 ఏళ్ల పాటు మనుగడలో ఉంటాయి. అయిదేళ్లలో వారి అప్పు తీరి మిగిలిన 20 ఏళ్ల పాటు విద్యుత్ విక్రయం ద్వారా ఆదాయం పొందుతారని సెర్ప్ అధికారులు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని 32 జిల్లాల్లో 4 వేల సంఘాలతో ఒక్కో మెగావాట్ సామర్థ్యం గల సౌరవిద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వీటి ఏర్పాటును సౌర విద్యుత్ విభాగం పర్యవేక్షిస్తుందని అధికారులు తెలిపారు.2050 నాటికి 100 కోట్ల మందికి స్థిర ఆదాయం :: ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరుగుతోంది. 2050 నాటికి సోలార్ ఎనర్జీ తయారీ 20 రెట్లు వృద్ధి చెందుతుందని అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) నివేదించింది. దాదాపు 100 కోట్ల మందికి ఆ రంగం స్థిర ఆదాయం కల్పించనుందని తెలిపింది. ఈ మేరకు కాప్29 సదస్సుకు హాజరైన కేంద్ర పర్యావరణ, అటవీశాఖ సహాయమంత్రి కీర్తి వర్ధన్ సింగ్, సహజ వనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి కర్మ షెరింగ్ సమక్షంలో అధికారికంగా ఈ నివేదికను విడుదల చేశారు. ఈ రిపోర్ట్ తయారీకి ఐఎస్ఏ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా సమీకరించే ఎనర్జీ పెంపునకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. దేశ స్థిరాభివృద్ధిలో సౌరశక్తి పాత్రను కేంద్రం గుర్తించిందని, అందుకు తగిన విధంగా సోలార్ ఎనర్జీ పరిధిని విస్తరించేందుకు ప్రపంచ వాటాదారులతో కలిసి పని చేస్తోందన్నారు. ఐఎస్ఏ నివేదికలో సూచించిన వినూత్న విధానాల ద్వారా మరింత మెరుగ్గా సౌరశక్తిని వినియోగించుకోవచ్చని చెప్పారు. నివేదికలోని వివరాల ప్రకారం సౌరశక్తితో గణనీయమైన సామాజిక, పర్యావరణ, ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయి. 2050 నాటికి ప్రపంచ సౌరశక్తి సామర్థ్యం 20 రెట్లు పెరుగనుంది. స్లో ట్రాన్సిషన్, డైనమిక్ ట్రాన్సిషన్, షైన్ అనే మూడు విధానాలతో నెట్-జీరో(కార్బన్‌ను విడుదలను పూర్తిగా తగ్గించడం) లక్ష్యాన్ని సాధించవచ్చు.



**ఇస్కా రాజేష్ బాబు ,**
**ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**

# ఏటీఎంలో చోరీ యత్నం

**సంగారెడ్డి, జూన్ 3 (వార్తా ప్రభ)** సంగారెడ్డి, జూన్ 3, రాయలసీమ సమయం ప్రతినిధి : పారిశ్రామిక వాడ ఐడిఏ బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఏటిఎం లో చోరీకి విఫలయత్నం జరిగింది. ఏటిఎం మిషన్ పగలగొడుతుండగా అలారం మోగడంతో దొంగ పరారైయాడు. మంగళవారం తెల్లవారు జామున 03:01 నుండి 03:24 మధ్యలో గుర్తు తెలియని నేరస్తుడు బీరప్ప బస్తీ, బొల్లారం లో గల హెచ్డిఎఫ్సీ ఏటీఎం ను పగులగొట్టి డబ్బులు దొంగతనం చేయుటకు ప్రయత్నం చేసి విఫలం అయినాడు.

# ఏడాది కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం

● ప్రతిపక్షంగా వైకాపా విఫలం

● కాకినాడ టీడీపీ జిల్లా అధ్యక్షులు నవీన్



**కాకినాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎన్డీఏ నేతృత్వంలోని ఏర్పడిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచిందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ప్రతిపక్షంగా ఉన్న వైకాపా సరైన పాత్రను పోషించలేక రాష్ట్ర ప్రజల నుంచి ఛీత్కారంనకు గురైందని చెప్పారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో జ్యోతుల నవీన్ కుమార్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నాటికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుందని ఈ యాడాదిలో 3వేలు ఉన్న పింఛను 4వేలకు పెంచామని, అలాగే రోడ్ల గుంతలు మూసి ప్రజా రవాణాను మెరుగుపరచామన్నారు. 1634 పోస్టులకు డీఎస్సీ తీసుకునేందుకు సిద్ధమైందని, మత్స్యకారులకు 20 వేల రూపాయలు సహాయం, ప్రతినెలా ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు, రాజధాని పనులు పున ప్రారంభం, అన్న క్యాంటీన్లను తెరిచి పేదవారి ఆకలి నింపడం, రైతు పండించిన ధాన్యం కొని తక్షణమే నగదు చెల్లించామని చెప్పారు. ఇటువంటివి ప్రతిపక్ష వైసిపికి కనబడలేదన్నారు. ఆ పార్టీ అధినేత జగన్ ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి మద్యం నిషేధం హామీ ఇచ్చి 3500 కోట్లు అక్రమ సంపద చేశారన్నారు. అన్న క్యాంటీన్ మూయించి పేదలకు తిండిని దూరం చేశారన్నారు. 151 సీట్లు ఇచ్చిన దాన్ని వినియోగించుకోకుండా అక్రమాలు, అన్యాయాలు చేశారన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారన్నారు. ఎన్నో సబ్సిడీ, డొల్ల కంపెనీలు పెట్టి రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. అతను ప్రతిపక్షపాత్రను సరిగ్గా పోషించలేక ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమం చేసి చూపెట్టి రాబోయే కాలంలో రాష్ట్రానికి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులకు జ్యోతుల నవీన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కోర్పు సాయి తేజ,పెంకే శ్రీనివాస్ బాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 20న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ వార్షిక సాధారణ సమావేశం

**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కృష్ణా జిల్లా శాఖ వార్షిక సాధారణ సమావేశం కలెక్టర్ మరియు కృష్ణాజిల్లా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ డి.కె. బాలాజీ ఆదేశాల మేరకు ది.20-06-2025న ఉదయం గం.10.30ని.లకు జిల్లా పరిషత్ సమావేశ మందిరము, జడ్.పి. కార్యాలయ ప్రాంగణం, మచిలీపట్నం నందు జాయింట్ కలెక్టర్, కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో నిర్వహించుటకు ఆదేశములు జారీచేసి ఉన్నారు. అదే సమావేశంలో నూతన మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు కూడా జరుగునని తెలియజేయటమైనది. కావున ఈ వార్షిక సమావేశమునకు కృష్ణా జిల్లాలోని రెడ్ క్రాస్ ప్యాట్రన్, వైఎస్ ప్యాట్రన్, జీవిత సభ్యులు మరియు అసోసియేట్ జీవిత సభ్యులు అందరూ ది.20-06-2025న ఉదయం గం.10.30 ని.లకు జిల్లా పరిషత్ సమావేశ మందిరము, జడ్.పి. కార్యాలయ ప్రాంగణం, మచిలీపట్నం నందు హాజరు కావలసినదిగా కోరటమైనది.

# కరెంట్ ట్రాన్స్‌పార్మర్ వద్ద మంటలు త్రుటిలో తప్పిన అగ్ని ప్రమాదం



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** యోగాంధ్ర 2025 సోమవారం గుడివాడ పట్టణమునందు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యోగాసనాల వద్ద బయట వైపు కొత్త పురపాలక సంఘ కార్యాలయ రోడ్డులో ఉన్న చింతల కాలువ, అల్లూరి సీతారామరాజు బొమ్మ వద్ద ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్ అగ్నిప్రమాదం జరుగగా వెంటనే గుడివాడ అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాన్ని తీవ్రస్థాయి అవ్వకుండా నియంత్రించడం జరిగిందని జిల్లా అగ్నిమాపక సహాయ అధికారి జె. ఆంజనేయులు తెలిపారు. వెంటనే స్పందించడం వల్ల పెను ప్రమాదం తప్పిందన్నారు. ట్రాన్స్ఫార్మర్ ప్రక్కన రావిచెట్టు ఉండడంవల్ల వాటి ఎండిన ఆకులు రాలి పడటం వల్ల, ట్రాన్స్ఫార్మర్ నుండి స్పార్క్ వచ్చి ఆకులపై పడి అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించడం వల్ల ఆ మంటలు ట్రాన్స్ఫార్మర్ కు వ్యాపించకుండ నియంత్రించడం జరిగింది.

# ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణి..

● యోగాంధ్ర సెలబ్రేషన్స్ వేడుకల్లో పాల్గొన్న వాకర్సుందరికి ధన్యవాదాలు..



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** సోమవారం ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దరిశి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు జీకే ఎలక్ట్రానిక్స్ అధినేత గుండు గంగాధర్ రావు వితరణతో ఉచిత చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ కనులవిందుగా జరిగిన యోగాంధ్ర సెలబ్రేషన్స్ వేడుకల్లో పాల్గొన్న వాకర్స్ అందరికి ముఖ్యంగా వాలంటరీగా సేవలందించిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు చిన్నం గంగాధరరావు, ఎం. లక్ష్మీనారాయణ రెడ్డి, ఎం. సి. హెచ్. నారాయణ రెడ్డి, మహంకాళి వీర శేఖర్, కోలా వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్ రెడ్డి, చలువాది వెంకట మోహనరావు, పువ్వాడ రమేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో ప్రజలు కష్టపడితే సహించను : ఎమ్మెల్యే రాము

- విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** విద్యుత్ కోతలతో ప్రజలు కష్టపడితే సహించేది లేదని, సమస్యల పరిష్కారం పై విద్యుత్ అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ఉదయం సమావేశం అయ్యారు. గ్రామాల్లో విద్యుత్ కోతలు, టిడ్కో కాలనీలో విద్యుత్ సమస్యలు, నియోజకవర్గంలోని సమస్యలపై అంశాల వారీగా అధికారులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. అధికారులు ఇచ్చిన వివరణపై ఎమ్మెల్యే రాము అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నియోజకవర్గంలో విద్యుత్ శాఖ పనితీరు అధ్వాన్నంగా ఉందని, ఇకనుంచైనా తీరు మార్చుకోవాలని సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. నిర్లక్ష్యం విడకుంటే సమస్యల పరిష్కారం కోసంపై స్థాయికి వెళతానని సమావేశంలో ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సక్రమంగా విద్యుత్ సరఫరా, గ్రామాల్లో విద్యుత్తు లైన్ల సమస్యలు, టిడ్కో కాలనీలో విద్యుత్ లైట్ల సమస్యల పరిష్కారం పై ప్రత్యేకంగా దృష్టిపెట్టామన్నారు. చంద్రబాబు పాలన అంటే సమస్యలు లేకుండా విద్యుత్ సరఫరా అవుతుందనే పేరు ఉండేదని కానీ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న విద్యుత్ వర్కుల పనులన్నీ వేగవంతంగ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారులు, ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, ఐలా చైర్మన్ లింగప్రసాద్, విద్యుత్ శాఖ ఈ.ఈ. జీవి శ్రీనివాసరావు, ఏడీఈలు కే.వర్మ, పి. కిరణ్ బాబు, ఏ.ఈలు సూర్యప్రకాష్, బ్రహ్మానందం, విద్యుత్ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మునేశ్వరరావు లాంటి అభిమానులు టిడిపి కలిగి ఉండటం గర్వకారణం - మాజీ జడ్పిటిసి బండే



**కోడూరు, జూన్ 3 (వార్తాప్రభ) :** ధూళిపూడి మునేశ్వరరావు లాంటి అభిమానులు కలిగి ఉండటం తెలుగుదేశం పార్టీకి, కోడూరు మండలానికి అదృష్టమని, మీలాంటి అభిమానులను పార్టీ ఎన్నటికీ మరిచిపోదని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కోడూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ జెడ్పిటిసి బండే శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నెల 27,28,29 తేదీలలో కడపలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కు కోడూరు గ్రామం నుండి తెలుగుదేశం పార్టీకి అభిమాని ధూళిపూడి మునేశ్వర రావు సైకిల్ మీద బయలుదేరి యాత్రను దిగ్విజయంగా జయప్రదం చేయడంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మహానాడులో స్టేజి మీదకు పిలిచి అభినందించడం కోడూరు మండలానికి గర్వకారణం అన్నారు. అనంతరం మునేశ్వరావును పూలమాలలతో, దృశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి వెంకటేష్ కోడూరు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పూత బోయిన శ్రీనివాసరావు, కాగిత శివప్రసాద్, జాన్ విల్సన్, పిల్లి మల్లికార్జునరావు, మందపాకల నీటి సంఘం అధ్యక్షులు అప్పికట్ల రవీంద్రబాబు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా జరుగుతున్న "కలశ యాత్ర" ను జయప్రదం చేద్దాం.

-అఖిల భారత యాదవ మహాసభ జోనల్ చైర్మన్ శేషపాణి యాదవ్ పిలుపు






**నంద్యాల,జూన్ 3 (వార్తాప్రభ) :** స్థానిక పద్మావతి నగర్ నందు గల శ్రీ కృష్ణ దేవాలయం లో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రేజంగుల రాజు కలశ యాత్ర సమావేశం అఖిల భారత యాదవ మహా సభ నంద్యాల జిల్లా కన్వీనర్ పెరుగు శివకృష్ణ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ రాయలసీమ జిల్లాల కన్వీనర్ శేష పని యాదవ్ కాటమరాజు పచ్చిక బయల్ల రాష్ట్ర అధ్యక్షులు సిఎంఆర్ యాదవ్ లు హాజరైనారు. ఈ సమావేశంలో శేషపాణి యాదవ్, సీఎంఆర్ లు యాదవులు మాట్లాడుతూ అహిర్ రెజ్మెంట్ కోసం దేశవ్యాప్తంగా కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రేజాంగుల కలస యాత్ర జరుగుతుందన్నారు. ఈ యాత్రను ఆంధ్రప్రదేశ్ లో జయప్రదం చేయాలని ప్రతి యాదవ కుటుంబం నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు 1962వ సంవత్సరంలో చైనాతో జరిగిన యుద్ధంలో రేజాంగు అనే ప్రాంతంలో అహిర్ యాదవ్ రెజిమెంట్ ఈ కంపెనీ లోని 118 మంది అహిర్ యాదవ రెజిమెంట్లు 5000 మంది చైనా దేశం సైనికులతో విరోచితంగా పోరాడి మట్టుకరిపించిన చరిత్ర యాదవ అహిరేజ్మెంట్ కి దక్కుతుందన్నారు. ఈ అహిర్ రెజిమెంట్ ని యదా విధంగా కొనసాగించాలని అఖిల భారత యాదవ మహాసభ డిమాండ్ చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బండారు నాగేశ్వర్ యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్, బోధనం చంద్రశేఖర్ యాదవ్, అంగజాల కృష్ణ యాదవ్, టీచరు వెంకటేశ్వర్లు యాదవ్, చంద్రుడు యాదవ్, కాళ్ల మనోహర్ యాదవ్, హరినాథ్ యాదవ్, డివి సుబ్బయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నారాయణ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ బాలికలకు వసతి గృహాన్ని ఏర్పాటు చేయండి

- సబ్ కలెక్టర్ కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిఎల్పి యాదవ్ వినతి.



**మార్కాపురం, జూన్ 3 (వార్తాప్రభ) :** మార్కాపురం డివిజన్ కేంద్రంలో బీసీ బాలికలకు వసతి గృహాన్ని ఏర్పాటు చేయవలసిందిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ మార్కాపురం సబ్ కలెక్టర్ కోరారు. సుమారు 15%శీ% మందికి పైగా విద్యార్థినులు ప్రతి విద్యా సంవత్సరంలోనూ హాస్టల్ లేని కారణంగా ఉన్నత పాఠశాల విద్యను అభ్యసించకుండానే తమ తమ గ్రామాలకు పరిమితమవుతున్నారు. బాలిక విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి మార్కాపురంలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయమని అనేక సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం తరపున విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నామని రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేటు భవనంలో అయినా వసతి గృహాన్ని ప్రారంభించి పేద బీసీ బాలికలను విద్యావంతులను చేసేందుకు కృషి చేయవలసిందిగా సబ్ కలెక్టర్ గారిని కోరడమైనది. వసతి గృహాన్ని శాశ్వత ప్రాతిపదికన స్థల సేకరణ చేసి నూతన భవనాన్ని నిర్మించే ఏర్పాట్లను చూస్తామని కూడా సబ్ కలెక్టర్ గారు హామీ ఇవ్వడం అయినది. ఈ సంవత్సరం ఎట్టి పరిస్థితుల్లో కూడా పుల్లలచెరువు త్రిపురాంతకం ప్రాంతాల నుంచి కూడా వస్తున్నటువంటి బాలికలకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయడం ద్వారా డ్రాపవుట్లు లేకుండా అందరినీ విద్యావంతులుగా చేసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సబ్ కలెక్టర్ గారు తగు ప్రయత్నాలు చేస్తామని హామీ ఇవ్వడం అయినది. ప్రతి విద్యా సంవత్సరం మొదట్లో బీసీ సంఘం వారి అభ్యర్థన మేరకు అప్పటి సబ్ కలెక్టర్లు ఆర్డీవోలు వేరే వసతి గృహాల్లో బాలికలకు కొంత మేరకు అవకాశం కల్పిస్తున్నారని ఇది సరిపోని పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం తప్పనిసరిగా ప్రైవేటు భవనంలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయవలసిందిగా బీసీ సంఘ%శీ% ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్ అబ్రహం రాజకుమార్ శంకర్ గౌడ్ వెంకటేష్ నారాయణ రాంబాబు ముదిరాజ్ పాల్గొన్నారు

# సెక్టార్ సమావేశం మరియు కిషోరి వికాసం శిక్షణ తరగతులు





**పెనుగంచిప్రోలు, జూన్ 3 (వార్తాప్రభ) :** చిల్లకల్లు ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు నందు మంగళవారం సెక్టార్ సమావేశము మరియు కిషోరి వికాసం శిక్షణ తరగతులు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ డి శ్రీ లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించి, వేసవి శిక్షణ తరగతుల వలన ఈసారి బాలికలకు కలిగే ఉపయోగాలు గురించి తెలియజేశారు. సిడిపిఓ లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ చదువు మూడవ నేత్రమని చదువుకుని సాధికారిక సాధించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో భాగంగా కిషోర్ బాలికలలో నాయకత్వము మరియు సాధికారికత గురించి బాలికలకు వివరించడం జరిగింది. పెనుగంచిప్రోలు గ్రామ సర్పంచి వేల్పుల పద్మ కుమారి మాట్లాడుతూ బాలికలు అందరూ చదువుకోవాలని నాయకత్వ లక్షణాలతో ఉండి మంచి ఉద్యోగాలు సాధించుకోవాలని తెలియజేశారు. అలాగే పెనుగంచిప్రోలు మండల సిసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి బాలిక పొదుపు బాట పట్టాలని సాధికారికతతో ఉండాలని తెలియజేశారు. వాసవ్య మహిళా మండలి నుంచి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం నేరమని బాలికలకు 18 బాలురుకి 21 సంవత్సరం నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని తెలియజేయడం జరిగింది. యోగేంద్ర కార్యక్రమాలలో భాగంగా కిషోరి బాలికలతో యోగాసనాలు చేయించడం జరిగింది,యోగా వలన కలిగే ఉపయోగాలు గురించి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల సెక్టార్ సూపర్ గ్రేడ్ వన్ సెక్టర్స్ సూపర్వైజర్ ఉషారాణి,మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు ఎమ్మెస్కేలు వివో లు మరియు కిషోరి బాలికలు పాల్గొనడం జరిగింది.

# వేసవి శిక్షణ శిబిరాలతో విజ్ఞానం..





**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా చౌటపల్లి శాఖ గ్రంథాలయంలో మంగళవారం చిత్రలేఖనం, చదరంగం మరియు క్యారమ్స్ పోటీల యందు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహకుడు జీ రత్నచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిబిరాలకు హాజరవడం ద్వారా వారి యొక్క సృజనాత్మకతను మరింత పెంచేలా ప్రోత్సహిస్తాయని తెలిపారు. అలాగే పట్టణ పరిధిలోని శాఖా గ్రంధాలయం, రాజేంద్రనగర్ నందు వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగింది. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో ఆటలాడించడం, పాటలు పాడించడం, కథలు చెప్పించడం జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి. శాంతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలు పంపిణీ



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండల పరిధిలోని వలివర్తిపాడు రైతు సేవా కేంద్రం నందు మంగళవారం రైతులకు సబ్సిడీ వరి విత్తనాలు (ఎంటియు-1318) పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామ వ్యవసాయ సహాయకుడు ఆమోసు మాట్లాడుతూ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు అవసరమైన వరి విత్తనాలు సిద్ధంగా ఉంచామనీ పేర్కొన్నారు. సబ్సిడీ విత్తనాలు కోసం రైతులు ఆధార్, భూమి పాస్ పుస్తకం తెచ్చుకొని ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు పంచకర్ల బ్రహ్మయ్య, టిడిపి నాయకులు రేమల్లి రజినీకాంత్, గ్రామ రైతులు శాయని దుర్గా ప్రసాద్, గుడవలి నరసింహారావు తదితరులు పాలుగొన్నారు.

# రాజకీయ వేదికలకు దూరం.. ఎన్జీఓ భవనము



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** ప్రజా అవసరాలకు మాత్రమే పట్టణంలోని ఎన్జీఓల భవనం వినియోగానికి ఇస్తామని గుడివాడ ఎన్జీవోస్ అసోసియేషన్ పాలక కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల అవసరాలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ, ప్రజాసంఘాల కార్యక్రమాలకు, ఉద్యోగ సంఘాలు మరియు ఉద్యోగస్తులకు అవసరమైన కార్యక్రమాలకు మాత్రమే ఎన్జీవోస్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్జీవో హెూంను ఇవ్వడం జరుగుతుందని కమిటీ సభ్యులు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. రాజకీయ కార్యక్రమాలు మరియు రాజకీయ నిరసనలకు ఎన్జీవో హెూం వేదిక కాదని, అటువంటి కార్యక్రమాలకు హెూమ్ లో అనుమతించమని కమిటీ సభ్యులు తెలిపారు. తాము ఏ ఒక్క పార్టీకి అనుకూలం మరియు వ్యతిరేకం కాదనీ స్పష్టం చేసిన ఎన్జీవో కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఈ నెల 5, 6 తేదీల్లో ఐటీఐల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ - ప్రవేశాల కన్వీనర్ ఎం.కనకారావు



**విజయవాడ, జూన్ 3 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐ, ప్రైవేటు ఐటీఐల్లో ప్రవేశాలకు ఈ నెల 5, 6 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు మెరిట్ నంబరు ప్రకారం ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని విజయవాడ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్, ప్రవేశాల కన్వీనర్ ఎం.కనకారావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పదో తరగతి మార్కుల జాబితా, టీసీ, కులధ్రువీకరణపత్రం, ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వ ఐటీఐలో అడ్మిషన్ పొందిన అభ్యర్థుల్లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు మినహా ఇతర కేటగిరీల అభ్యర్థులు రూ. 60 కాషన్ డిపాజిట్ చెల్లించాలని, ప్రైవేటు ఐటీఐల్లో చేరగోరు అభ్యర్థులు నిబంధనల ప్రకారం ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మెరిట్ నంబరు కోసం విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐలోని హెల్ప్‌డెస్క్‌లో సంప్రదించాలని, మరిన్ని వివరాలకు 0866-2475575, 9490639639, 7780429468 నంబర్లలో సంప్రదించవచ్చని, కౌన్సెలింగ్ తేదీని రిజిస్టర్డ్ మొబైల్ నంబరుకు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని కన్వీనర్ కనకారావు తెలిపారు.

